నవతెలంగాణ
నమ్మదగిన తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
శనివారం ఆగస్టు 03, 2024 www.navatelangana.com

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



- సీఐ వెంకట్

నవతెలంగాణ-చండూరు

యువత మత్తు పదార్థాలకు అలవాటుపడితే జీవితం అంధకారమవుతుందని, వాటికి దూరంగా ఉండాలని చండూరు సీఐ వెంకట్ తెలిపారు. శుక్రవారం స్థానిక డాన్‌బోస్కో కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. యువత మత్తు మందు వాడడం వల్ల శరీరంలో తెలియని మార్పులు చోటు చేసుకుంటాయని, యువత బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బాలశౌరిరెడ్డి, అధ్యాపకులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

వీరేశం దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన బచుపల్లి దంపతులు



నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, పుష్ప దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం నకిరేకల్ మాజీ ఎంపీపీ బచుపల్లి శ్రీదేవి గంగాధర్‌రావు దంపతులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి వీరార్జున్ రెడ్డి, నకిరేకంటి నరేందర్, పెద్ద యాదగిరి, గాధగోని కొండయ్య, మంగినపల్లి రాజు, చెవుగోని శ్రీను, బలిశెట్టి బాలరాజు, వేమారపు నరసింహులు, రాచకొండ శ్రీధర్, కందికట్ల శివకుమార్ తదితరులు ఉన్నారు.

కాలువలకు.. గండ్ల గండం..?



కరువుతో అల్లాడిన ఎడమ కాలువ ఆయకట్టు నేడు జలకళలతో కలకలాడుతుంది. నీరు లేక ఎండిపోయిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు కు నేడు రోజుకు లక్ష క్యూసెక్కుల చొప్పున వరదనీరు వచ్చి చేరుతుండడంతో రాబోయే మూడు నాలుగు రోజుల్లోనే సాగర్ ప్రాజెక్టు నిండే అవకాశం కన్పిస్తుంది. ఇప్పటికే 550 అడుగుల నీటిమట్టం చేరిన నాగార్జున సాగర్ ప్రాజెక్టు కు పెద్ద ఎత్తున వరద నీరు వస్తుండడంతో వచ్చిన నీటిని ఎడమ కాలువ ద్వారా కిందికి వదులుతున్నారు. నీటిని విడుదల చేయడం వల్ల నల్లగొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాలలో సాగు ,తాగునీటి కష్టాలు తీరనున్నాయి. నీటి విడుదల చేస్తున్న సమయంలో కాలువల పరిస్థితి ఎలా ఉందో అధికారులు, ప్రభుత్వం పట్టించుకోవడం పట్ల రైతుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు . కాలువ కట్టలు బలహీనంగా ఉండడంతో ఎప్పుడు గండ్లు పడతాయోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. గతంలో నిడమనూరు మండలంలో కాలువకు గండి పడటంతో వందలాది ఎకరాల పంట పొలాలు అనేక గ్రామాలు నీటిన మునిగిపోయాయి. అలాంటి పరిస్థితులు ఇప్పుడు కూడా ఎక్కడ తలెత్తుతాయోనని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. కాలువ కట్టల మరమ్మతుల పనుల్లో నాణ్యత లేదని విమర్శలు వినిపిస్తున్నాయి..

- బలహీనంగా కాల్వ కట్టలు
- నీటి విడుదలతో పొంచి ఉన్న ప్రమాదం
- గతంలో నిడమనూర్ వద్ద పడిన గండి
- నీట మునిగిన వందలాది ఎకరాలు
- ప్రస్తుత పనుల్లో నాణ్యత కరువు
- ఎగువ నుంచి భారీగా వస్తున్న వరద

నవతెలంగాణ- మిర్యాలగూడ

ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని కాలువ మరమ్మతుల కోసం నిధులు కేటాయించగా ఎడమకాలువ లైనింగ్, బెడ్డింగ్ పనులనుఈ ఏడాది ఏప్రిల్ వరకు పనులు పూర్తి చేయాలని సదరు కాంట్రాక్టర్‌ను ప్రభుత్వం ఆదేశించింది. అయితే ప్రస్తుతం జరుగుతున్న పనుల్లో నాణ్యత లోపిస్తుండడంతో ఎడమకాలువకు మరో గండి పడే అవకాశం లేకపోలేదని రైతులుఆందోళన చెందుతున్నారు.



ఎగువ ప్రాజెక్టు నుంచి భారీగా వస్తున్న వరద నీరు...

ప్రస్తుత వర్షాకాల సీజన్‌లో కృష్ణా బేసిన్‌లో ఎగువ రాష్ట్రాల్లో వర్షాలు భారీగా కురుస్తున్నందున ఎగువన ఉన్న ప్రాజెక్టులు నిండుకుండలా మారుతున్నాయి. ఆల్మట్టి, నారాయణ్‌పూర్, భీమా, జూరాల ప్రాజెక్టులు నిండి దిగువకు నీటిని విడుదల చేస్తుండడంతో శ్రీశైలం ప్రాజెక్టుకు వరద నీరు భారీగా చేరుతుండడంతో శ్రీశైలం ప్రాజెక్టు సైతం నిండడంతో సోమవారం అధికారులు శ్రీశైలం ప్రాజెక్టు గేట్లను ఎత్తివేసి నీటిని దిగువ సాగర్ ప్రాజెక్టు కు నీటిని విడుదల చేస్తున్నారు.శుక్రవారం సాయంత్రం నాటికి నాగార్జునసాగర్ జలాశయానికి 5 లక్షల పైగా నీరు వచ్చి చేరుతుంది. వరద ప్రవాహం తీవ్రంగా ఉండటం వల్ల 2,3 రోజుల్లో సాగర్ జలాశయం నిండనుంది.



గత సీజన్లో వర్షాభావ పరిస్థితుల కారణంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో చెరువులు, కుంటలు ఎండిపోయాయి. అయితే సాగర్ జలాశయం నిండినట్లయితే ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని చెరువులను, కుంటలను నింపేందుకు ప్రభుత్వం ఎడమ కాలువకు నీటిని విడుదల చేశారు. కాలువ కట్ట పలుచోట్ల బలహీనంగాఉండడంతో ఎక్కడ గండి పడుతుందోనని సందేహాలు ఉన్నాయి. అదే జరిగితే జరిగే నష్టం ఊహించని విధంగా ప్రమాదం సంభవించే అవకాశముంది. పెద్ద ఎత్తున పంట నష్టంతోపాటు ప్రాణ నష్టం కూడా జరిగే అవకాశంలేకపోలేదు. నాగార్జునసాగర్ ఎడమకాల్వ ఆధునీకరణలో భాగంగా 2004లో సీసీ లైనింగ్ కోసం ఏర్పాటు కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రపోజల్‌ను కేంద్రానికి పంపించారు. వాటిని పరిశీలించిన ప్రభుత్వం ప్రపంచ బ్యాంక్ నుంచి 2009లో నిధులు మంజూరు చేశారు. 2009లో సాగర్ ఎడమకాలువతోపాటు మేజర్లు, మైనర్లఆధునీకరణ పనులను ప్రారంభించారు. సాగర్ ఎడమకాలువ నుంచి ఖమ్మం టేకులపల్లి వరకు, ప్రకాశం జిల్లా లింగంగుట్ల సర్కిల్ పరిధి వరకు, నూజివీడు సర్కిల్ పరిధి వరకు పనులను చేపట్టారు. అప్పటి పనుల్లో నాణ్యతాప్రమాణాలు సరిగా లేకపోవడంతోనే నిడమనూరు వద్ద గండి ఏర్పడినట్లు తెలుస్తుంది. నిడమనూరులో గండి ఏర్పడి వందలాది ఎకరాలు మునగగా ప్రభుత్వం కాల్వ కట్ట మరమ్మతులకోసం నిధులు కేటాయించగా ఇప్పటివరకు మరమ్మతు పనులు పూర్తి కాలేదు. నీటి విడుదల కొన్ని రోజులపాటు కొనసాగితే కాలువ కట్ట మరింత బలహీనంగా మారి నిడమనూరు మండలం బొక్కమంతులపాడు(బికెపహడ్) మరో గండి ఏర్పడే అవకాశం పొంచి ఉంది.

కాలువ మరమ్మతుల కోసం రూ.44.78కోట్లు....

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సాగర్ ఎడమకాలువ మరమ్మతు పనుల నిమిత్తం గత ప్రభుత్వం రూ.44.78కోట్లు కేటాయించింది. నల్లగొండ జిల్లాలో 1.89 కిమీ నుంచి 73.800 కిమీ వరకు ఉన్న కాలువ మరమ్మతులకు



రూ.15.78కోట్లు, సూర్యాపేట జిల్లాలో 74 కిమీ నుంచి 133 కి.మీ వరకు ఉన్నకాలువ మరమ్మతుల కోసం రూ.29కోట్లుకేటాయించారు. కాంట్రాక్టర్ పనులను ఆలస్యంగా, నాసిరకంగా చేపడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ నాటికి పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌తో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకున్నప్పటికీ సదరు కాంట్రాక్టర్ ఆలస్యంగా పనులు చేస్తుండడంతో 20శాతం పనులు మిగిలి ఉన్నాయి. ప్రస్తుతం పలు చోట్ల లైనింగ్, ఫ్లోరింగ్ దెబ్బతినడంతో రూ.30కోట్లతో అధికారులు మళ్లీ ప్రతిపాదనలు పంపారు. నాణ్యతా లోపం వల్ల పలు చోట్ల లైనింగ్ వేసిన కొద్దిరోజులకే ధ్వంసమైపోతుంది. నల్లగొండ జిల్లా పరిధిలో ఎడమకాలువపై మొత్తం 30 యూటీలు (కాల్వ కిందుగా వర్షం నీరు(ప్రవహించేది) ఉండగా ప్రస్తుతం ఐదు యూటీల వద్ద మరమ్మతు పనులు చేస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలో 54 మేజర్లు...

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎడమకాలువ పరిధిలో మొత్తం 54 మేజర్లు ఉండగా నల్లగొండ జిల్లాలో 30, సూర్యాపేట జిల్లాలో24 మేజర్లు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో మేజర్ల కింద 98030 ఎకరాలు, 31 ఎత్తిపోతల పథకాల కింద 47.690 ఎకరాల సాగు భూమి ఉంది. సూర్యాపేట జిల్లాలో మేజర్లు ఎత్తిపోతల పథకాల కింద మొత్తం 2.35లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. నల్లగొండ జిల్లాలో రాజవరం, సూరేపల్లి, నార్కెట్లగూడ, ముదిమాణిక్యం, వజీరాబాద్, కిష్టాపురం,ముల్కలకాల్వ మేజర్ల కింద 2వేల ఎకరాలకు పైగా ఆయకట్టు కలిగి ఉన్నాయి. ప్రధాన కాల్వ ద్వారా 11వేల క్యూసెక్కుల నీటి సామర్థ్యం ఉండగా మేజర్లకు గరిష్టంగా 156క్యూసెక్కుల నీటిసామర్థ్యం ఉంది. 2010లో సుమారు రూ.4444కోట్లతో చేపట్టిన ఆధునీకరణ పనులు నిధులు సరిపోక పూర్తి చేయకపోవడంతో మేజర్ల లైనింగ్ మధ్యలో ఆగిపోయింది. అన్ని మేజర్లు. కాలువలకు లైనింగ్, ఫ్లోరింగ్ చేయడం ద్వారా నీరు వృథా కాకపోవడంతో పాటు చివరి భూములకు సైతం నీరందించే అవకాశముందని రైతులు పేర్కొంటున్నారు. మరోసారి గండ్లు పడకుండా మరమ్మతు పనులను త్వరగా పూర్తి చేయాలని రైతులు కోరుతున్నారు.

- 85శాతం పనులు పూర్తి
లక్ష్మణ్ (ఎన్ఎస్పీ ఈఈ, మిర్యాలగూడ)

నాగార్జునసాగర్ ఎడమకాల్వ లైనింగ్, ఫ్లోరింగ్ పనులు 85శాతం మేర పూర్తయ్యాయి. మిగిలిన పనులు మరో మూడు రోజుల్లో పూర్తి చేస్తాం. మట్టి వదులుగా ఉండడంతో ఒక చోట కొత్తగా వేసి లైనింగ్ కిందకి జారిపోయింది. అక్కడ మరమ్మతులు చేపడుతున్నాం. కురియాతండా వద్ద లైనింగ్ పనులు మూడు రోజుల్లో పూర్తవుతాయి.

ఆవుల జంగమ్మ సేవలు మరువలేనివి

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు



నవతెలంగాణ-చిట్యాల

నిజాయితీగా పని చేసిన సుంకెనపల్లి మాజీ సర్పంచ్ ఆవుల జంగమ్మ సేవలు మరువలేనివని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. మండలం లోని సుంకెనపల్లి గ్రామంలో శుక్రవారం ఆ పార్టీ సీనియర్ నాయకురాలు, గ్రామ మాజీ సర్పంచ్ ఆవుల జంగమ్మ స్మారకార్థం నిర్మించిన స్థూపాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సంతాప సభ లో ఆయన మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఓట్లు, సీట్లు కమ్యూనిస్టులకు తగ్గినా ప్రజా సేవలో ఆ పార్టీ కార్యకర్తలు ముందే ఉన్నారన్నారు. అవకాశవాద రాజకీయాలకు దూరంగా కమ్యూనిస్టులు ఉన్నందున కొంత బలహీనంగా కనబడుతోంది నిజమే అయినా భవిష్యత్తులో కమ్యూనిస్టు పార్టీకి ప్రజల్లో ఆదరణ లభిస్తోందన్నారు.చట్ట సభల్లో కమ్యూనిస్టు అభ్యర్థులు తగినంతగా లేకపోవడం వల్ల పేద,మధ్య తరగతి రైతు కుటుంబాల వారికి తగిన ప్రాధాన్యత లభించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జంగమ్మ ఆశయ సాధన కోసం పార్టీ కార్యకర్తలు, వారి కుటుంబ సభ్యులు శాయశక్తులా కృషి చేయాలని కోరారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, మల్లం మహేష్, రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు కత్తుల లింగస్వామి, మెట్టు నర్సింహా, నాయకులు కొసనం లింగారెడ్డి, దేశబోయిన లింగస్వామి, కత్తుల యాదయ్య గ్రామ మాజీ సర్పంచ్ లు కక్కరేణి నర్సింహా,ఆవుల యాదయ్య, బొందయ్య, జంగమ్మ కుమార్తె తెల్సూరి అండాలు, భర్త ఆవుల యాదగిరి, సాయి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

డిండి ఎత్తిపోతల పథకానికి డీపీఆర్‌ను వెంటనే ఆమోదించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి



నవతెలంగాణ -మునుగోడు

జిల్లాలో క్షామ పీడిత, ఫ్లోరైడ్ ప్రాంతాలైన దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలకు సాగునీరు అందించే డిండి ఎత్తిపోతల పథకం కు డీపీఆర్ ను వెంటనే ఆమోదించి సాగునీరు అందించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చాపల మారయ్య అధ్యక్షతన నిర్వహించిన నియోజకవర్గంలోని ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2016లో జీవో ఎంఎస్ నెంబర్ 107 ద్వారా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం డిండి ఎత్తిపోతల పథకానికి రోజుకు అర టీఎంసీ చొప్పున 60 రోజులలో, 30 టీఎంసీల నీరు జిల్లాలోని సింగరాజుపల్లి గొట్టిముక్కుల చింతపల్లి లక్ష్మణాపురం శివన్న గూడెం రిజర్వాయర్లు నింపి సాగునీరు అందించడం ద్వారా ఈ మునుగోడు దేవరకొండ ప్రాంతాలను వ్యవసాయ రంగానికి నీరు అందించి అభివృద్ధి చేయాలని నిర్ణయించిందన్నారు. రిజర్వాయర్లకు సంబంధించిన పనులు కొంతమేరకు జరిగిన కీలకమైన డీపీఆర్ ను ఆమోదించకపోవడం ..అట్లాగే సుమారు 27 కిలోమీటర్ల కాలువని తవ్వే పనులకు సంబంధించిన పర్యావరణ అనుమతుల కోసం లేఖలు రాయకపోవడం ద్వారా ఆ ప్రభుత్వం తీవ్రమైన తప్పిదానికి పాల్పడిందని విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని వెంటనే ఆమోదించి పర్యావరణ అనుమతుల కోసం లేఖలు రాసి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని కోరారు. గత ప్రభుత్వం మాదిరిగా ఈ ప్రభుత్వం ప్రాజెక్ట్ రిజర్వాయర్ పనులు నిధుల కేటాయింపు విషయములో నిర్లక్ష్యం చేస్తే , ప్రజల నుండి తిరుగుబాటు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందని తెలిపారు. ఈనెల 9న నల్లగొండలో ప్రాజెక్టుపై సదస్సు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సదస్సులో మునుగోడు దేవరకొండ ప్రాంతంలోని రైతులు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నారీ ఐలయ్య ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండా శ్రీశైలం ,పాలడుగు నాగార్జున ,గట్టుప్పల, మునుగోడు, నాంపల్లి ,మర్రిగూడెం మండల కార్యదర్శి కర్నాటి మల్లేష్ , నాంపల్లి చంద్రమౌళి, మిర్యాల భరత్, ఏర్పుల యాదయ్య , నాయకులు మునుగోడు మండల సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు, యాస రాణి శ్రీను, వేముల లింగస్వామి, సాగర్ల మల్లేష్, వడ్లమూడి హనుమయ్య ,ధనుంజయ, అచ్చిన శ్రీను, నారగోని నరసింహ పాల్గొన్నారు.

వృద్ధురాలి హత్య

- పది తులాల బంగారం అపహరణ
- స్థానికులు గుర్తించడంతో నిందితుడు పరార్
- మిస్టరీని ఛేదిస్తాం : డీఎస్పీ శివరాం రెడ్డి



సంఘటనా స్థలంలో క్లూస్ టీం..

నవతెలంగాణ- నార్కట్‌పల్లి

ఒంటరి వృద్ధురాలు హత్యకు గురై పది తులాల బంగారం అపహరించిన సంఘటన మండలంలోని బ్రాహ్మణ వెల్లంల గ్రామంలో శుక్రవారం వెలుగు చూసింది. పోలీసులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. బ్రాహ్మణ వెల్లంల గ్రామం లో ఒంటరిగా రెబ్బ జనమ్మ (72) నివాసం ఉంటుంది. అదే గ్రామానికి చెందిన చెందిన కొలను రంగనాయకమ్మ సంవత్సరం కింద రెబ్బ జానమ్మ వద్ద లక్ష రూపాయలు అప్పు తీసుకుంది. ఆ డబ్బులకు కేవలం వడ్డీ మాత్రమే చెల్లిస్తుంది. మొత్తం డబ్బులు చెల్లించాలని జానమ్మ రంగనాయకమ్మకు ఒత్తిడి తెస్తుందని భావించి శుక్రవారం తెల్లవారుజామున రంగనాయకమ్మ కుమారుడు కొలను కార్తీక్ జానమ్మ ఇంట్లోకి.. తెల్లవారుజామున 4 గంటల సమయంలో ఇంటి గోడ పైనుంచి ఇంట్లోకి ప్రవేశించాడు. జానమ్మ గొంతు పిసికి హత్యకు పాల్పడ్డాడు. జానమ్మ ఒంటిపై ఉన్న గాజులు, దిద్దులు, మెడలో ఉన్న హారాన్ని అపహరించాడు.



స్థానికులు గుర్తించడంతో నిందితుడు పరార్

ప్రతిరోజు జానమ్మ తెల్లవారుజామున ఇంటి బయట ఊడ్చి శుభ్రం చేసుకోవడం అలవాటు. శుక్రవారం జానమ్మ ఇల్లు ఊడ్చకపోవడంతో ఇంటి పక్కనే నివాసముంటున్న అండా లు జానమ్మ కు తలుపుతట్టి పిలిచినప్పటికీ పలకకపోవడంతో అనుమానంతో తన కుమారుని వెంటబెట్టుకుని వచ్చి జానమ్మ ఇంట్లో కార్తీక్ ఉన్నట్లు గుర్తించారు. జానమ్మ ఇంట్లో నీకేం పని అని ప్రశ్నించడంతో కార్తీక్ తన వెంట తెచ్చుకున్న ద్విచక్ర వాహనంపై ఇంటి నుండి వేగంగా పరారయ్యాడు. అండాలు అతను కుమారుడు జానమ్మ ఇంట్లోకి వెళ్లి చూడగా జానమ్మ విగతజీవిగా పడి ఉంది. దీంతో పోలీసులకు సమాచారం అందించారు.

సంఘటనా స్థలంలో క్లూస్ టీం..

జానమ్మ హత్య విషయాన్ని స్థానికుల ద్వారా తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి ఎస్సై క్రాంతి కుమార్ సిబ్బందితో కలిసి చేరుకున్నారు.జానమ్మ వికితజీవిగా పడి గమనించి విచారిస్తున్న క్రమంలో కార్తీక్ ఇకనుంచి ఇంటి నుంచి పారిపోయినట్లు స్థానికులు పోలీసులకు వివరించారు. హత్యజరిగిన ప్రదేశాన్ని నల్లగొండ క్లూస్ టీం సిబ్బంది చేరుకొని వేలిముద్రలను స్వీకరించారు. జానమ్మ ఒంటిపై ఉన్న గాయాలను గుర్తించారు అనంతరం పోస్టుమార్టం నల్గొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు

హత్య మిస్టరీని ఛేదిస్తాం : డీఎస్పీ శివరాం రెడ్డి

బ్రాహ్మణ వెల్లంల గ్రామంలో జరిగిన జానమ్మ హత్య మిస్టరీని త్వరలోనే ఛేదిస్తామని నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. పోలీసులు, స్థానికులతో జరిగిన తీరును తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హత్య మిస్టరీని త్వరలోనే ఛేదిస్తామని పేర్కొన్నారు. కార్తీక్ బంగారాన్ని దొంగిలించుకుని పోయే క్రమంలో జానమ్మను హత్య చేసి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు.సంఘటనా స్థలాన్ని సిఐ నాగరాజు, చిట్యాల ఎస్ఐ ధర్మ పోలీస్ సిబ్బంది చేరుకొని నిందితుని కోసం గాలిస్తున్నారు.

మాదకద్రవ్యాల పై అవగాహన



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా, శుక్రవారం మాల్పొలి గవర్నమెంట్ హై స్కూల్లో విద్యార్థినులకు గంజాయి, మాదక ద్రవ్యాలపై నల్లగొండ వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. మాదకద్రవ్యాలపై జరిగిన నష్టాలను విద్యార్థులకు వివరించారు. అనతరం అల్లాఉద్దీన్ విద్యార్థులకు స్టడీ మెటీరీయల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ వన్‌టౌన్ ఎస్ఐ శంకర్, హెడ్మాస్టర్ రెహమాన్, సుమలత, షరీఫ్ అల్లాఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రైతులకిచ్చిన మాట తప్పొద్దు

- మహిళా రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ కందాల ప్రమీల



నవతెలంగాణ-కేతపల్లి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులందరికీ ఇచ్చిన మాట తప్పొద్దని మహిళా రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ కందాల ప్రమీల అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రమీల మాట్లాడుతూ రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల ప్రచారం లో రైతులకు 2లక్షల వరకు రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చారు కానీ నేడు విడతల వారీగా జరుగుతున్న మాఫీ లో రైతులకు రేషన్ కార్డులు వేరుగా ఉండాలని, 7శాతం వడ్డీల పేరుతో రైతులు వేలకు వేలు అసలు వడ్డీ కట్టాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. వడ్డీ చెల్లిస్తేనే మళ్లీ రుణం మంజూరు చేస్తాం లేకుంటే లేదు అంటూ బ్యాంకు వారు కొర్రీలు పెడుతున్నారని తెలిపారు. వ్యవసాయ అధికారులకు బ్యాంకులకు సమన్వయం లేని కారణంగా పొంతన లేని రుణాలతో రైతులు నిండా మునిగే స్థితి ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే ఆలోచించి రైతులను ఆదుకోవాలని, రైతులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం 2018 నుండి 2023 డిసెంబర్ 3వ తేదీ వరకు ఉన్న రుణం 2 లక్షలు మొత్తం మాఫీ చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు కోట లింగయ్య లకపాక రాజు ఆదిమల్ల సుధీర్ సతిరెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్లపై ప్రభుత్వం చిన్న చూపు



నవతెలంగాణ-నాంపల్లి

సంక్షేమ హాస్టళ్లపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తున్నదని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బొట్టు శివకుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టల్ మొత్తం చెట్లు, చెత్త చెదారంతో నిండిపోయి అపరిశుభ్రంగా ఉందన్నారు. నీటి వసతి కూడా సరిగా లేదన్నారు. బాత్రూంలు సరిగా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్ వార్డెన్ ఇన్‌చార్జి కావడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పర్మినెంట్ వార్డెన్ నియమించి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొండమీటి మోహన్, చందు ,గౌతమ్, విగ్నేష్ ,నిఖిల్ ,ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ బాలికల హాస్టల్‌కు ప్రహరీ గోడ నిర్మించాలి

చండూరు : ఎస్సీ బాలికల హాస్టల్ ప్రహరీగోడ నిర్మించాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బొట్టు శివకుమార్‌డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎస్సీ బాలికలు, బీసీ బాలుర ,ఎస్సీ బాలుర హాస్టల్లో సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ బాలికల హాస్టల్ కు గోడ నిర్మాణంలో కొద్దిగా లోపం ఉందన్నారు. బీసీ బాలుర హాస్టల్లో సరైన వసతులు లేవన్నారు.ఎస్సీ బాలుర హాస్టల్లో బాత్రూంలు, కిటికీలు సరైన సౌకర్యాలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో అరుణ మహేశ్వరి, మనీష్, విగ్నేష్,సైదులు, యాదగిరి, అలివేలు పాల్గొన్నారు .



గ్రామాలు, మున్సిపాలిటీల్లో... స్వచ్ఛధనం, పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించాలి

- కలెక్టర్ నారాయణ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 5 నుండి 9 వరకు స్వచ్ఛదనం ,పచ్చదనం కార్యక్రమాన్ని అన్ని గ్రామాలు, మున్సిపాలిటీలలో నిర్వహిం చాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. శుక్రవారం ఆయన నల్గొండ నుండి మండల స్థాయి అధికారులతో స్వచ్ఛదనం పచ్చదనం పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మొక్కలు నాటడం, తాగునీరు, వివిధ సంస్థల పరిశుభ్రత,వీధి కుక్కల బెడద తగ్గించడం వంటి అంశాలను చేపట్టాలన్నారు. అన్ని గ్రామాల్లోనూ నీటి నిల్వ కట్టడాల ను నిర్మించాలని, ప్రతి 1,000 మంది జనాభాకు ఒక కమ్యూనిటీ సోక్ పిట్ నిర్మాణం చేపట్టాలని, శ్రమదానం ద్వారా పల్లెలను పరిశుభ్రం చేయాలని చెప్పారు. ఈ నెల 7 వ తేదీన పల్లెనిద్ర చేసి 8వ తేదీన అన్ని గ్రామాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగంపై ప్రజల ల్లో అవగాహన కల్పించి వాడకుండా చూడాలన్నారు. కుక్కల బెడద ఇటీవల ఎక్కువైనందున ప్రజలు కుక్కల బారిన పడకుండా చూడాలన్నారు. గ్రామాలు, మున్సిపాలిటీలలో అన్ని ఇండ్లకు మిషన్ భగీరథ తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో ఎనిమల్ బర్త్ కంట్రోల్ కింద కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.స్వచ్ఛదనం, పచ్చదనంపై ఈ నెల 3 న అన్ని గ్రామాలలో సంబంధిత సిబ్బందితో సమావేశం నిర్వహించి కార్యక్రమ ప్రణాళిక రూపొందించి రూపొందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, డి ఎఫ్ ఓ రాజశేఖర్, ఇతర జిల్లా అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని కడపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామ శాఖ కార్యదర్శి వాడపల్లి శ్రీను సోదరుడు వాడపల్లి సోమయ్య అనారోగ్యంతో మృతిచెందారు. శుక్రవారం ఆ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దహన సంస్కారాల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుబ్బాక యాదగిరిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు సైదులు, పుల్లయ్య, వెంకన్న, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

తాటిచెట్టుకు ఉరేసుకొని గీత కార్మికుడు మృతి



నవతెలంగాణ-మునగాల

తాటి చెట్టుకు ఉరేసుకొని గీత కార్మికుడు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన దేశగాని వెంకటేశం(64) కల్లు గీత కార్మికుడు. తన ఆరోగ్య పరిస్థితి సక్రమంగా లేని కారణంగానే తాటిచెట్టుఎక్కి ఉరేసుకున్నట్లు బావిస్తున్నారు. మృతుడు తాటిచెట్టుకు వేలాడం చూసిన మరో కార్మికుడు కుటుంబ సభ్యులకు తె దింపారు. స్థానికుల సహాయంతో మృతదేహాన్ని అతి కష్టం మీద కిందకు దించారు. ఈ సమయంలో అదే గ్రామానికి చెందిన నాగార్జునకు తీవ్రగాయాలైయ్యాయి. మృతుని కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ హామీలను అమలుచేయాలి

- సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్



నవతెలంగాణ-కోదాడరూరల్

కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా చేసి ఆర్డిఓ సూర్యనారాయణకి వినతిపత్రం అందించి మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ముందు హామీఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు వాస పల్లయ్య, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి సయ్యద్ హుస్సేన్, పిఓఎల్ జిల్లా నాయకులు వాసా కరుణాకర్, పిఓడబ్ల్యు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మి పావని పాల్గొన్నారు.

ఆంక్షలు లేకుండా రుణమాఫీ వర్తింపజేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



నవతెలంగాణ-మద్దిరాల

ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. శుక్రవారం పోలుమల్ల గ్రామంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దశలవారీగా రైతులకు చేస్తున్న రుణమాఫీ విషయంలో రేషన్ కార్డుతో సంబంధం లేకుండా రుణమాఫీ వర్తింప చేయాలన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీలో కొంతమంది రైతుల పేర్లు లేకపోవడంతో ఆందోళన చెందుతున్నారని అన్నారు. రైతులు రుణమాఫీ జాబితాలో పేరు లేదని వ్యవసాయ అధికారుల చుట్టూ బ్యాంకర్ల చుట్టూ తిరుగుతున్నా ఫలితం ఉండడం లేదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షల రూపాయల రుణమాఫీని షరతులు లేకుండా వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టు పరిధిలో పూర్తిస్థాయిలో వ్యవసాయ సాగు కోసం వరి నాట్లు వేయడం కోసం నీటిని విడుదల చేయాలన్నారు. వ్యవసాయ అధికారులు రైతు భీమా గురించి గ్రామాలలో అవగాహన కల్పించి దరఖాస్తులు స్వీకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్ రెడ్డి, పులుసు సత్యం, దండా వెంకటరెడ్డి, మండల నాయకులు పోలోజు సైదులు, దీకొండ ఉపేందర్, పాతూరి మల్లారెడ్డి, ఆకుల రమేష్, పద్మా రెడ్డి పాల్గొన్నారు.

మామునూరు శ్రీరాములు ఆశయ సాధనకు కృషిచేయాలి..

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు మామునూరి శ్రీరాములు ఆశయ సాధన కోసం కృషి చేయాలని మల్లు నాగార్జున్ రెడ్డి పిలుపునిచ్చారు. పోలుమల్ల గ్రామంలో శుక్రవారం జరిగిన శ్రీరాములు దశదిన కర్మ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. వెట్టి చాకిరి,దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించిన మల్లు స్వరాజ్యం భీమిరెడ్డి నరసింహారెడ్డి గార్ల తో కలిసి పనిచేసిన నికార్సైన కమ్యూనిస్టు శ్రీరాములని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం, కందాల శంకర్ రెడ్డి ,దండ వెంకటరెడ్డి, నాయకులు సైదులు, ఉపేందర్, ఆకుల రమేష్, పాతూరు మల్లారెడ్డి శ్రీరాములు కుటుంబ సభ్యులు వెంకన్న ఆకుల మహేష్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



- జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోట చలం

నవతెలంగాణ-అర్వపల్లి

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉంటూ.. దోమలు ప్రభలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటచలం అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వర్ష కాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమమును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేసిన ఆయన మాట్లాడుతూ.. వర్ష కాలంలో వర్షాలు పడడం వలన మన ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండడం వలన దోమల స్థావరాన్ని ఏర్పాటు చేసుకొని అవి కుట్టడం వలన మలేరియా, డెంగ్యూ,చికెన్ గున్యా వ్యాధి గ్రస్తుల నుండి ఒకరి నుండి మరొకరికి కుట్టి వ్యాప్తి చేస్తాయని, ముఖ్యంగా ఈ వర్ష కాలంలో నీరు కలుషితం కావడం వలన,కలుషితమైన ఆహారం పదార్థాలు , ఈగలు వాలిన ఆహార పదార్థాలు తినడం వలన , టైఫాయిడ్,నీళ్ల విరేచనాలు,బంక విరేచనాలు, కలరా సంభవించే అవ్కరం ఉన్నందున వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, వేడి వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని, నీళ్ళు కాచి వడబోసి త్రాగాలని అవగాహణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ మాలోతు బిచ్చునాయక్, ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు నర్సయ్య ,సూపర్ వైజర్ లలిత, వాణీ, దుర్గ,శ్రీనివాస్,ఉపాధ్యాయులు,ఆశ కార్యకర్తలు,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

జీవో నెం.10ని రద్దు చేయాలి

- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు



నవతెలంగాణ-తుంగతుర్తి

అంగన్వాడీ టీచర్లు ఆయాలకు అరకొరగా రిటైర్మెంట్ బెనిఫిట్ నిర్ణయిస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్10ని రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరుణ కుమారి, డిప్యూటీ జనరల్ సెక్రటరీ సిహెచ్ సీతామహలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో 50 మంది అంగన్వాడీ టీచర్లు ఏఐటీయూసీలో చేరిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెం.10 వల్ల అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు తీవ్రంగా నష్టపోతున్నారని ఆ జీవోను రద్దుచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి న్యాయవాది గుగులోతు రాజారాం, జిల్లా ఉపాధ్యక్షులు శ్యాంసుందర్ ప్రాంతీయ గౌరవాధ్యక్షులు కోటా రామస్వామి అంగన్వాడి నాయకురాలు ఏ.స్వప్న, రేకల సుమిత్ర, వడ్లకొండ మంజుల, కజ్జం హరిత, సరస్వతి, భాగ్యమ్మ, స్వప్న, మల్లమ్మ శోభ, రాణి, కవిత, చంద్రకళ ఉష, విమల, ఝాన్సీ పాల్గొన్నారు.

అమరుల త్యాగం ఎంతో గొప్పది



- తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మడ్డీ అంజిబాబు

నవతెలంగాణ-ఆత్మకూరు(ఎస్)

అమరుల త్యాగం ఎంతో గొప్పదని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మడ్డీ అంజిబాబు అన్నారు. శుక్రవారం మండలంలోని పాతర్ల పహాడ్ గ్రామంలో అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్రను వారు ప్రారంభించి మాట్లాడారు. సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి నివాళులర్పిస్తూ సంఘం జిల్లా అధ్యక్షుడు ఏలుగూరి గోవిందు అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. కల్లుగీత కార్మికుల హక్కుల కొరకు పోరాడి అమరులైన సంఘం నాయకులను యాది చేసుకుంటూ ఆగస్టు 2న బొలగాని పుల్లయ్య 36వ వర్ధంతి నుండి 18న సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి వరకు అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర ప్రతి సంవత్సరం లాగానే అన్ని జిల్లాల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. గీత కార్మికుల అభ్యున్నతికి కృషిచేసిన బొమ్మగాని ధర్మబిక్షం, యస్ ఆర్ దాట్ల, తొట్ల మల్సూర్, బైరు మల్లయ్య, దేశిని చిన్న మల్లయ్య, వర్దెళ్ళి బుచ్చి రాములు, పెరుమాళ్ళ జగన్నాథం, బొలగాని పుల్లయ్య లాంటి అమరవీరులను స్మరించుకుంటూ నేటి తరానికి వారి త్యాగాలను తెలుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అబ్బ గాని బిక్షం, ఉయ్యాల నగేష్, బత్తుల జనార్ధన్ ,బోడపట్ల జయమ్మ, జేర్రిపోతుల కృష్ణ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ తండ రమేష్ బట్టుపల్లి నాగ మల్లయ్య దోనేటి పిచ్చయ్య ఆకుల రమేష్ కట్ట గోవర్ధన్ సొసైటీ అధ్యక్షులు బత్తుల వెంకన్న భీమ గాని రాములు పబ్బతి శీను దొంతగాని అంజయ్య పాల్గొన్నారు.

పోస్టల్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- హుజూర్నగర్ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ గౌని సురేష్ గౌడ్



నవతెలంగాణ-కోదాడరూరల్

తపాలశాఖ పథకాలను, వివిధ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తపాలశాఖ హుజూర్నగర్ సబ్ డివిజన్ అధికారి గౌని సురేష్ గౌడ్ అన్నారు. అనంతగిరి మండల పరిధిలోని శాంతినగర్ గ్రామ బ్రాంచ్ పోస్టాఫీసు ఆధ్వర్యంలో తపాలా సేవలు మరింత విస్తృతం చేయాలని డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాం అనే కార్యక్రమం కింద ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్ట్ బ్రాంచ్ ఆఫీసులకు 5జీ చరవాణిలను అందుబాటులోకి తీసుకువచ్చామని, దీని ద్వారా నెట్ వర్క్ సమస్యలను పూర్తిగా అధిగమించి వినియోగదారులకు ఎప్పటికప్పుడు సేవలను అందిస్తున్నామన్నారు. 4 శాతంతో సేవింగ్స్ ఖాతా, అధిక వడ్డీతో రికవరింగ్ డిపాజిట్, అమ్మాయిల పేరు మీద సుకన్య సమృద్ధి ఖాతాలు, అబ్బాయిల పేరు మీద పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, ఫిక్స్ డిపాజిట్ రూపంలో మహిళా సమ్మాన్ సేవింగ్ పత్రం, కిసాన్ వికాస్ పత్రం, రూ.520కే రూ.10 లక్షల ప్రమాద బీమాను ఇండియా పోస్ట్ సిమెంట్స్ బ్యాంకు ద్వారా అందిస్తున్నామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐపిబి మేనేజర్ రాజేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, శాంతినగర్ పోస్టుమాస్టర్ శ్యామల, ఇతర పోస్ట్ ఆఫీస్ సిబ్బంది కోటయ్య, మటీన్, వెంకటేష్, మల్లయ్య శ్రీనివాసరావు, రంగారావు, నరేందర్, సాయి తేజ రెడ్డి, గోపమ్మ, యాకూబ్, లావణ్య, కవిత పాల్గొన్నారు.

ఓబీసీ 9వ జాతీయ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-తిరుమలగిరి

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం తిరుమలగిరి మండల కేంద్రం చౌరస్తాలో మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహం ముందు అఖిల భారత జాతీయ ఓబీసీ 9వ మహాసభ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు, మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్ యల్సోజు నరేష్ మాట్లాడారు. ఆగస్టు 7, 8 తేదీల్లో నిర్వహించే జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి వంగరి బ్రహ్మం, జిఎమ్పిఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య, తుంగతుర్తి నియోజకవర్గ పద్మశాలి సంఘం అధ్యక్షులు పొన్నం వెంకన్న, బలిజ సంఘం జిల్లా అధ్యక్షులు సోమరాజు, జై భారత్ రాష్ట్ర నాయకులు దుస్సా రామ్మూర్తి, బీసీ సంక్షేమ సంఘ నాయకులు కాసాని శ్యామ్ యాదవ్, ముద్దంగుల యాదగిరి, వంగరి సోమకృష్ణ, చింతకింది సోమనారాయణ, చేల్కపల్లి శ్రీనివాస్, మద్దూరి రాములు, మడిపల్లి అశోక్ గౌడ్, శీలం ఉపేందర్ గౌడ్, మున్నా, గిలకత్తుల హరికృష్ణ, సోమేష్, పెద్ద సోమయ్య రాములు, మహేష్ గౌడ్, నరసింహ స్వామి, జనార్ధన్ పాల్గొన్నారు.

మాజీ సర్పంచులు ముందస్తు అరెస్ట్



నవతెలంగాణ-నేరేడుచర్ల

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తాజా మాజీ సర్పంచులు రాష్ట్ర సచివాలయం ముట్టడికి శుక్రవారం వెళుతున్నారని తెలిసి ముందస్తుగానే మండలంలోని పలు గ్రామ పంచాయతీ మాజీ సర్పంచులను ఎస్సై రవీంద్ర నాయక్ ఆధ్వర్యంలో అరెస్టు చేశారు. గత సర్పంచుల హయాంలో జరిగిన అభివృద్ధి పనుల్లో పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా తాజా మాజీ సర్పంచులు శుక్రవారం సచివాలయం ముట్టడికి పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా మండలంలోని కల్లూరు, పెంచికల్ దిన్న, రోల్లవారిగూడెం, బూర్గుల తండా ,పెంచికల్ దిన్న గ్రామాల తాజా మాజీ సర్పంచులను ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా కల్లూరు మాజీ సర్పంచ్ పల్లెపంగా నాగరాజు మాట్లాడుతూ కల్లూరు గ్రామపంచాయతీలో తొమ్మిది లక్షల అరవై వేల రూపాయలు పెండింగ్లో ఉన్నాయని వెంటనే ఆ నిధులను విడుదల చేయాలన్నారు.

రైతు సంఘం, కౌలు రైతు సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని రామలక్ష్మీపురం గ్రామంలో కౌలు రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి అన్నెం పాపిరెడ్డి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డవెంకటయ్య కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నాగేశ్వరావు ఆధ్వర్యంలో రైతు సంఘం, కౌలు రైతు సంఘం కమిటీలను శుక్రవారం ఎన్నుకున్నారు. రైతు సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడిగా దేశిరెడ్డి సైదిరెడ్డి, ఉపాధ్యక్షులుగా అన్నెం నరసింహారెడ్డి, కార్యదర్శులుగా ఉల్లెందులభాస్కర్, సహాయ కార్యదర్శులుగా సత్యనారాయణ రెడ్డి, భిక్షమరెడ్డి లను, కౌలు రైతు సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడిగా అన్నెం ప్రవీణ్ రెడ్డి ఉపాధ్యక్షులుగా తుపాకుల రామయ్య, కార్యదర్శిగా గంగిరెడ్డి అంజిరెడ్డి, సహాయ కార్యదర్శులుగా కోటిరెడ్డి, అన్నెం వెంకటరెడ్డిని ఎన్నుకున్నారు.

ఎంపీఓ శ్రీనివాస్‌కు ఆత్మీయ వీడ్కోలు

నవతెలంగాణ-నాగారం



నాగారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీఓగా పనిచేస్తూ బదిలీపై వెళుతున్న దార శ్రీనివాస్‌కు శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీఓ మారయ్య అధ్యక్షతన ఆత్మీయ వీడ్కోలు సన్మాన సభ సమావేశం నిర్వహించినారు. ఈ సందర్భంగా ధారా శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది ఈజీఎస్ గ్రామపంచాయతీ కార్యదర్శులు సర్పంచులు ఎంపీటీసీలు తనకు ఐదుసంవత్సరాలుగా సహకరించినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కూరం మణి వెంకన్న ఏపీ ఓ రవి సర్పంచులు ఎంపీటీసీలు కార్యదర్శులు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం-పచ్ఛదనంను పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో గ్రామాలు, వార్డులను జల్లెడ పట్టి వ్యర్థాలు తొలగించి, పరిశుభ్రం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 5 నుండి 9వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాలు నిర్వహణపై శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పంచాయతీ రాజ్, వైద్య, ఆర్ డబ్ల్యూఎస్, ఇరిగేషన్, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడివోలు, ఎంపివోలు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతి కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. అన్ని ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం నిర్వహణపై వ్యాస రచన, వకృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందచేయాలని సూచించారు. సీజన్ వ్యాధులు ప్రభలే కాలమని అందువల్ల పారిశుద్ధ్య కార్యక్రమాలను ముమ్మరంగా చేపట్టేందుకు ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలని ఆయన తెలిపారు. ఇందుకు గ్రామ, మున్సిపల్ వార్డుల స్థాయిలో టీములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

5వ తేదీన గ్రామాలు, పట్టణాల్లో కార్యక్రమం నిర్వహణ యొక్క ప్రాధాన్యతను తెలియచేయుటకు పెద్ద ఎత్తున అవగాహన ర్యాలీలు నిర్వహించాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రదేశాలను శుభ్రపరచాలని స్పష్టం చేశారు.చెత్త సేకరణ వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్సిస్టంఅమర్చాలని తెలిపారు.మరుగుదొడ్లు లేని కుటుంబాలను గుర్తించి మరుగుదొడ్లు మంజూరు చేయాలని అన్నారు. 6వ తేదీన తాగునీటి ట్యాంకులు శుభ్రపరచుట, క్లోరినేషన్ నిర్వహించేలా చైతన్యపరచాలన్నారు. 7వ తేదిన మురుగుకాల్వలు పూడిక తీయుట, వర్షపు, మురుగునీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీ ల్లోకి మళ్లించాలన్నారు. 8వ తేదిన వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించి సీజనల్ వ్యాదులు డెంగీ, మలేరియా, డయేరియా, చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రబల కుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. 9వ తేదీన శుక్రవారాలను డ్రై డేలుగా పాటించుటపై అవగాహన కల్పించాలని అన్నారు. పంచాయతి, మున్సిపల్ వార్డుల్లో శిథిలావస్థకు చేరిన భవనాలను గుర్తించి తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ సతీష్ కుమార్, డియల్పిఓ నారాయణరెడ్డి,డిఆర్డీఓ, సిఇఓ వివి అప్పారావు, పీఆర్ ఈ ఈ మాదవి, అన్ని మండలాల మండల ప్రత్యేక అధికారులు,, ఎంపిడివోలు, ఎంపీవోలు,ఎపిఓలు పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పించాలి



- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి

నవతెలంగాణ-సూర్యాపేట

సంక్షేమ హాస్టల్లో మౌలిక వసతులు సరిగా లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే మౌలిక వసతులు కల్పించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి డిమాండ్ చేశారు. కేవీపీఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న సంక్షేమ హాస్టల్లో అధ్యయన యాత్రలో భాగంగా శుక్రవారం స్థానిక ఎస్సీ బాలికల బి హాస్టల్, ఎస్సీ బాలికల కళాశాల వసతి గృహంలో సర్వే నిర్వహించి ఆయన మాట్లాడారు. సంక్షేమ హాస్టల్లో కనీస వసతులు కల్పించుట కోసం బడ్జెట్ విడుదల చేయాలన్నారు. హాస్టల్లో విద్యార్థులకు సరిపోయే విధంగా నీటి సౌకర్యం ఉండడం లేదని విమర్శించారు. బాత్రూమ్ టాయిలెట్స్‌లకు డోర్స్ కూడా సక్రమంగా లేవని ధ్వజమెత్తారు. గత రెండు సంవత్సరాల క్రితం నుండి బెడ్ షీట్స్ దుప్పట్లు పంపిణీ జరగలేదన్నారు. జనరల్ హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు నెలకు 200 రూపాయలు ఇవ్వాలని కళాశాల వసతి గృహ విద్యార్థులకు పాకెట్ మనీ నెలకు 1500 రూపాయలు ఇవ్వాలని కోరారు. హాస్టళ్లకు దొడ్డు బియ్యం సరఫరా చేస్తుండడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సన్న బియ్యం పంపిణీ చేయాలన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి రెగ్యులర్ గా డాక్టర్లతో వైద్య పరీక్షలు నిర్వహించాలని పేర్కొన్నారు. హాస్టల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయిన సందర్భంలో విద్యార్థులు చిమ్మ చీకట్లో ఉంటున్నారని ప్రతి హాస్టల్లో ఇన్వర్టర్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు పిండిగ నాగమణి, విద్యార్థులు స్వప్న, మమత ,నాగమణి, హారిక తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను అమలు చేయాలి

- సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక



నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ శుక్రవారం సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ సూర్యాపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ విక్రమ్ భవన్ నుండి శంకర్విలాస్, పిఎస్ఆర్ మీదుగా తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక మాట్లాడుతూ.. కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇల్లు ,ఇళ్ల స్థలాలు, తదితర అనేక ప్రజా సమస్యలు పరిష్కారం కోసం పేద ప్రజలు సంవత్సరాలకు ఎదురుచూస్తున్నారన్నారు. తక్షణమే ప్రజా సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 6 గ్యారంటీల అమలు చేయకుంటే ఈనెల 8న కలెక్టరేట్ ముందు ఆగస్టు 21చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమాలో పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్,అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నర్సయ్య,పార్టీ డివిజన్ నాయకులు సయ్యద్, పిడమర్తి లింగయ్య,రాంజీ, పిఓడబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షులు సూరం రేణుక, కోశాధికారి జయమ్మ, ఐఎఫ్టియు జిల్లా కోశాధికారి వాజిద్,వీరబాబు, సునీల్, ఉపేందర్, సంతోషి మాతా,గౌరమ్మ, మోహన్, శంకర్, భాస్కర్ పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

- సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-చివ్వెంల

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్రమైన అన్యాయం చేసిందని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వేంకటేశ్వర్లు విమర్శించారు. మండల కేంద్రంలో శుక్రవారం రేగటి లింగయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను, అమలు పరచాలని డిమాండ్ చేశారు. రూ.2 లక్షల రుణమాఫీలో అవకతవకలను సవరించి రైతులను ఆదుకోవాలన్నారు. వెంటనే అర్హులైన పేదలందరికీ తెల్ల రేషన్ కార్డులను ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మండవ వెంకటేశ్వర్లు, బొమ్మగాని శ్రీనివాస్, మండల కార్యదర్శి, ఖమ్మం పాటి రాము, జిల్లా కమిటీ సభ్యులు బూర వెంకటేశ్వర్లు, నాయకులు అంతయ్య ప్రభాకర్, లింగయ్య, రామలింగం, దుర్గయ్య, లింగయ్య, ఎల్లమ్మ, వెంకటమ్మ ఉమా, నాగమణి పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
శనివారం | ఆగస్టు 03, 2024 | www.navatelangana.com

ఆరోపణలపై బీఆర్ఎస్,బీజేపీ నాయకులు సమాధానం చెప్పాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ఆలేర్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యపై అసత్య ఆరోపణలు చేసిన ప్రతిపక్ష పార్టీలు బీజేపీ,బీఆర్ఎస్ నాయకులు మాట్లాడింది నిజమైతే నిరూపించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎరుకల హేమేందర్‌గౌడ్ డిమాండ్ చేశారు.శుక్రవారం యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి పాదాల వద్ద ఆయన విలేకర్లతో మాట్లడూతూ కాంగ్రెస్ విసిరిన సవాలను ప్రతిపక్ష పార్టీలు స్వీకరించకపోగా వారు మాట్లాడిన మాటలన్నీ తప్పుడు మాటలని తేటతెల్లమైందన్నారు. అందుకే లక్ష్మీనారసింహస్వామి వారికి కొబ్బరికాయ కొట్టి ప్రతిపక్ష పార్టీలు చేసిన ఆరోపణలు అసత్యమని నిరూపించమన్నారు. ఆలేరు నియోజకవర్గం లో ప్రజాసేవ లక్ష్యంగా పనిచేస్తున్న బీర్ల ఐలన్నపై ఆరోపణలు చేస్తున్న బీజేపీ, బీఆర్ఎస్ నాయకులకు ప్రజలే సరైన బుద్ధి చెబుతారన్నారు.





వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-రామన్నపేట

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్డీ) జిల్లా నూతన కమిటీని గురువారం ఆ సంఘం జిల్లా మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవఅధ్యక్షులుగా మాటూరి బాలరాజుగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లేపల్లిస్వామి, జిల్లా అధ్యక్షులుగా సురుపంగ ప్రకాష్, జిల్లా ప్రధానకార్యదర్శిగా వనం ఉపేందర్, జిల్లా కోశాధికారిగా కొత్త లలిత, ఉపాధ్యక్షులుగా కొండాపురం మనోహర, అంజనేయులు, పిట్ట శ్యామసుందర్, సహాయ కార్యదర్శులుగా గడ్డం యాదగిరి, బర్ల పార్వతి, తుంగభూపాల్, జిల్లా కమిటీ సభ్యులు ఏర్పులశివయ్య, కొలనుపాక నాగయ్య, కీసరి వెంకట్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి ఎన్నికయ్యారు.

ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్‌గా వెంకటేశ్‌గౌడ్

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు ప్రభుత్వ జూనియర్ కాలేజ్ నూతన ప్రిన్సిపాల్‌గా పూజారి వెంకటేశ్వర్లు గౌడ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. జనగామ జిల్లా నర్మేట ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయన ఆలేరు ప్రభుత్వ జూనియర్ కాలేజీకి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా లెక్చరర్లు, విద్యార్థులు ఆయన్ను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

ఎట్టన్న స్ఫూర్తితో గీత కార్మికుల సమస్యలపై పనిచేస్తాం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కళ్ళు గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అమరజీవి సుదగాని ఎట్టయ్యను స్ఫూర్తిగా తీసుకొని పని చేస్తామని కేజీ కేఎస్ జిల్లా అధ్యక్షులు రాగిర్ కిష్టయ్య అన్నారు. ఆలేరు మండలం శర్బనాపురం గ్రామంలో కేజీకేఎస్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కల్లు గీతవృత్తి కోసం, సంక్షేమం కోసం పనిచేస్తూ అమరులైన అమరులను తలుస్తూ ఆగస్టు రెండు నుండి 18 తేదీ వరకు జరుగుతున్న అమరుల యాదిలో సభలను ఎట్టయ్య సొంత గ్రామమైన శర్బనాపురంలో ప్రారంభించారు. చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎట్టయ్య చేసిన సేవలను కొనియాడారు.కల్లుగీత కార్మికులకు ఇబ్బందులు ఉన్నా, తను ఉన్నానే భరోసా ఇస్తూ అనేక ఉద్యమాలు నిర్వహించిన గొప్ప వ్యక్తిగా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు దూపాటి వెంకటేష్, మండల గౌరవ అధ్యక్షులు సుదగాని సత్యరాజయ్య, మాజీ సర్పంచ్ సుదగాని నర్సమ్మ, సొసైటీ అధ్యక్షులు గడ్డమీది సత్తయ్య, సూదగాని కృష్ణ,పాలఉత్పత్తిదారుల సహకారసంఘం చైర్మెన్ సూదగాని పరుశరాములు,కారే రాజు, సూదగాని శ్రీను, గడ్డమీది యాదగిరి, రాచమల్లు సిద్దులు, సీత భిక్షపతి, అంగడి నగేష్, ఏదు లింగం తదితరులు పాల్గొన్నారు.



కరపత్రం విడుదల

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి మండలంలోని అనాజిపురం గ్రామంలో శుక్రవారం ఆవాజ్ రాష్ట్రస్థాయి శిక్షణా తరగతుల కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఎ ఇక్బాల్, ఆహ్వాన సంఘం ఉపాధ్యక్షులు ఎండి జహంగీర్, ఎండి అఫ్జల్ మాట్లాడుతూ ఈనెల 10, 11వ తేదీలలో భువనగిరి పట్టణంలో శ్రీ శ్రీనివాస (దివ్య) ఫంక్షన్ హాల్‌లో రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరారు.శిక్షణా తరగతుల లౌకిక వాద ప్రజాతంత్రశక్తులు ఈ తరగతులు జయప్రదం చేయాలని కోరారు. సమాజం ఐక్యంగా నిలపడం కొరకు దేశ ఐక్యతను చాటే విధంగా ఉంటాయని శిక్షణా తరగతుల మొదటి రోజున ముస్లిం స్వాతంత్ర సమరయోధుల ఫొటో ఎగ్జిబిషన్‌ను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్‌కె.లతీఫ్, ఎస్‌కె.ఇమామ్‌పాషా, మీర్ యూసుఫ్‌అలీ, ఎండి రజాక్, ఎండి రఫీ, ఎండి నజీబ్, ఎండి షానూర్, ఎండి సలీం, ఎండి షానూర్ బాబా పాల్గొన్నారు.

రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ కలిసిన మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-మోత్కూర్



తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,కార్పొరేషన్ చైర్మెన్ నాగరిగారి ప్రీతం,బీసీ కార్పొరేషన్ చైర్మెన్ నూతి శ్రీకాంత్‌గౌడ్‌లను శుక్రవారం టీపీసీసీ రాష్ట్ర మైనారిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎండి ఆయాజ్, ఎన్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి ప్రవీణ్ హైదరాబాదులోని వారి ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం శాలువాతో సన్మానించారు.వారి వెంట కాంగ్రెస్ నాయకులు వర్మ, ఎస్‌కె.బాబర్ ఉన్నారు.

'తనపై అరోపణలను బీర్ల అయిలయ్య నిరూపించుకోవాలి'

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

కొండపైన దుకాణల అనుమతి, దేవస్థాన ఉద్యోగుల బదిలీ అడ్డుకునేందుకు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య డబ్బుల వసూలుకు పాల్పడినట్లు పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారని, అవి అవాస్తవమని ఎమ్మెల్యే స్వామి వారి పాదాల వద్దకు వచ్చి ప్రమాణం చేసి నిరూపించుకోవాలని బీఆర్ఎస్ పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లడూతూ ఎమ్మెల్యేపై అరోపణలు చేస్తే కాంగ్రెస్ పట్టణ నాయకులు ఉలికి పడుతున్నారన్నారు.కొండపైన దుకాణాలు, అధికారులు బదిలీపై ఎంత డబ్బులు తీసుకున్నావో చెప్పాలని డిమాండ్ చేశారు. వసుల్లపై పట్టణ ప్రజలు కోడై కూస్తున్నారని తెలిపారు. 50 ఏళ్ల అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఏ ఒక్కనాడు గుట్ట అభివృద్ధిపై ఆలోచించలేదన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి రాగానే 1200 కోట్లతో ఆలయాన్ని మహాద్భుతంగా పునర్నించారన్నారు ఆయన ఆనవాలు లేకుండా చేయాలని కాంగ్రెస్ చేసిన ప్రయత్నం ఫలించదన్నారు యాదగిరిగుట్ట ఉన్నంతకాలం కెసిఆర్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు యాదగిరిగుట్ట కొండపై ఎంతో అభివృద్ధి చేయాల్సి ఉందని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అభివృద్ధిపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. పట్టణంలో ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తుందని భయపడ్డ కాంగ్రెస్ పట్టణ నాయకులు ప్రమాణాలకు తెరతీశారన్నారు.ఈ సమావేశంలో నాయకులు గడ్డం చంద్రం, సయ్యద్‌బాబా, షేక్.దావూద్, గడ్డమిది.రాజాలు, దండబోయిన వీరేష్, క్రాంతి, ఎండి.యాకుబ్, భక్తకన్నప్ప, తోటకూరి.మల్లేష్,చిరంజీవి పాల్గొన్నారు.



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-మోత్కూర్

దోమల పట్ల సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని దోమల వ్యాప్తి నివారించుటకు నీరు నిలువ లేకుండా చూసుకోవాలని మోత్కూర్ మున్సిపల్ కమిషనర్ బి. శ్రీకాంత్ అన్నారు. ఈ సందర్భంగా డ్రై, డే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా మోత్కూరు మున్సిపల్ పరిధిలోని గడిబజార్ ఏరియాలో వైద్య సిబ్బందితో కలిసి ప్రజలకు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటిచుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సీజనల్‌వ్యాధులకు దూరంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నిరోష అమరువతి, సైదమ్మ నవనీత జ్యోతి పుష్ప ఊర్మిళ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట

మండలకేంద్రానికి చెందిన కోయ యాదమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది.మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు రేగు సిద్దులు 50 కేజీల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో పెద్దోళ్ల ప్రభాకర్, కోయ బాలరాజు, గొల్లేనరావి బాబు, కోయ బాబు, కోయకనకయ్య పెద్దోళ్ల కర్నాకర్,పెద్దోళ్ల కార్తీక్, సిరిపంగ లక్ష్మణ్, రాంగళ్ల కిరణ్,కోయ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేటకు సబ్‌కోర్టు?

సంస్థాన్‌నారాయణపురం

చౌటుప్పల్‌కు రావాల్సిన జిల్లా సబ్‌కోర్టు రామన్నపేటకు తరలి వెళ్తున్నట్టు తెలిసింది.ఇందుకు సంబంధించి ప్రభుత్వం జీవో నెం.50 రూపొందించినట్లు తెలుస్తుంది. కొంతకాలంగా చౌటుప్పల్‌లో సబ్‌కోర్టు ఏర్పాటు చేయాలని న్యాయవాదులు,వివిధ పార్టీల రాజకీయ నాయకులు ఎంతో కృషి చేశారు. చౌటుప్పల్‌కు సబ్‌కోర్టును మంజూరు చేసిన ప్రభుత్వం జీవో నెంబర్ 50ని రూపొందించి రామన్నపేటకు తరలించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది.బీఆర్ఎస్ ప్రభుత్వం జిల్లాల పునర్విభజనలో భాగంగా 2016 అక్టోబర్ 11న చౌటుప్పల్ రెవెన్యూ డివిజన్‌ను ఏర్పాటు చేసింది.ఈ డివిజన్ కింద నారాయణపురం,చౌటుప్పల్,భూదాన్‌పోచంపల్లి, వలిగొండ,రామన్నపేట 5 మండలాలను కలిపి చౌటుప్పల్ డివిజన్‌కేంద్రంగా ఏర్పాటు చేశారు.చౌటుప్పల్ రెవెన్యూ డివిజన్ చుట్టూ మిగిలిన నాలుగు మండలాలు విస్తరించి ఉన్నాయి.65వ జాతీయ రహదారికి అనుకొని మధ్యలో చౌటుప్పల్ ఉంది. డివిజన్ పరిధిలోని మండలాల ప్రజలకు చౌటుప్పల్ సౌకర్యవంతంగా ఉంది.ఇప్పటికే డివిజన్ స్థాయికి సంబంధించిన వివిధ శాఖల కార్యాలయాలు,అధికారులను నియమించారు.ఇట్లాంటి సౌకర్యవంతమైన చౌటుప్పల్‌లో జిల్లా సబ్‌కోర్టు ఏర్పాటు చేయాలని కొంతకాలంగా న్యాయవాదులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు కోరుతున్నారు.జాతీయ రహదారికి అనుకొని ఉన్న చౌటుప్పల్లో జిల్లా సబ్‌కోర్టు ఏర్పాటు చేసినట్టయితే జిల్లాలోని అన్ని మండలాల ప్రజలకు బస్సు సౌకర్యం అందుబాటులో ఉంటుంది.రామన్నపేటలో ఏర్పాటు చేసినట్లయితే నారాయణపురం, భూదాన్ పోచంపల్లి,చౌటుప్పల్ మండలాల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.రామన్నపేటకు ఈ మండలాల నుంచి సరైన బస్సు సౌకర్యం లేదంటున్నారు.రోడ్డు సౌకర్యం అంతంత మాత్రంగానే ఉందంటున్నారు. చౌటుప్పల్ లోనే జిల్లా సబ్ కోర్టు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం పునర్ ఆలోచించాలని కోరుతున్నారు.లేనిపక్షంలో ఈ మండలాలకు చెందిన రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు ఆందోళనకు సిద్ధం అంటున్నారు.

ప్రభుత్వం పునర్‌ఆలోచించాలి
చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తాడూరు పరమేష్



అన్ని సౌకర్యాలతో జాతీయ రహదారికి అనుకుని ఉన్న చౌటుప్పల్ లోని జిల్లా సబ్ కోర్ట్ ఏర్పాటు చేయాలి.అందుకు ప్రభుత్వం పునరాలోచన చేయాలి.గత కొంతకాలంగా న్యాయవాదుల తరఫునుంచి ఉద్యమాలు నిర్వహిస్తున్నాం. చౌటుప్పల్ బార్ అసోసియేషన్ మీటింగ్లో తీర్మానం చేసాం.కోర్టు విధులకు సైతం హాజరు కాకుండా నిరసన వ్యక్తం చేస్తున్నాం.

చౌటుప్పల్‌లోనే సబ్ కోర్టు ఏర్పాటు చేయాలి
అడ్వకేట్ పుట్టపాక- కొలను అయోధ్య



చౌటుప్పల్‌లోనే జిల్లా సబ్‌కోర్టు ఏర్పాటు చేయాలి. నారాయణపురం,పోచంపల్లి, చౌటుప్పల్ ప్రజలతోపాటు జిల్లాలోని అన్ని మండలాల ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుంది. రామన్న పేటలో ఏర్పాటు చేస్తే రవాణా పరంగా ప్రజలు ఇబ్బందులకు గురవుతారు.ప్రభుత్వం పునర్ ఆలోచించాలి. రామన్నపేటలో ఏర్పాటు చేస్తే ముఖ్యంగా నారాయణపురం, పోచంపల్లి మండలాల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర వుతాయి. నారాయణపురం మండలంలోని పలు గిరిజనతండాల ప్రజలు ఇప్పటికే బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతూ చౌటుప్పల్‌కు వస్తున్నారు.మళ్లీ రామన్నపేటకు పోవాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయి.

సీపీఐ(ఎం) అంటే పిట్టల శ్రీనుకు ప్రాణం

- ఎర్రజెండా ముద్దు బిడ్డ పిట్టల శ్రీనివాస్
- శ్రీనివాస్ మరణం పార్టీకి, ప్రజా ఉద్యమానికి తీరని లోటు
- సీపీఐ(ఎం) పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు
- శ్రీను కుటుంబానికి అండ దండగా ఉంటాం
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్
- ఆడి పాడిన ప్రజా నాట్య మండలి కళాకారులు

నవతెలంగాణ-రామన్నపేట

ఎర్రజెండా అన్న, సీపీఐ (ఎం) అన్న పిట్టల శ్రీనివాస్‌కు ప్రాణమని సీపీఐ(ఎం) పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు.రామన్నపేట మండల కేంద్రానికి చెందిన ఆ పార్టీ మండల కమిటీసభ్యులు పిట్టల శ్రీనివాస్ మృతి చెందడంతో గురువారం ఆయన భౌతికకాయాన్ని జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, స్థానిక పార్టీ నాయకత్వంతో కలసి సందర్శించి, ఎర్రజెండాను కప్పి పూలమాలలేసి చెరుపల్లి జోహార్లర్పించారు. అనంతరం పార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అధ్యక్షతన నిర్వహించిన సంతాప సభలో ఆయన మాట్లాడుతూ పిట్టల శ్రీనివాస్ కడదాక మంచి కమ్యూనిస్టుగా ప్రజల పక్షాన నిలబడి పోరాడిన నిబద్ధత కలిగిన నాయకుడని అన్నారు. శ్రీనివాస్ చిన్నతనం నుండి సీపీఐ(ఎం) పార్టీ ఉద్యమాలకు ఆకర్షితుడై డీవైఎఫ్ఐ సంఘంలో చేరి యువజనుల సమస్యలపై జరిగిన ఉద్యమాల్లో పాల్గొన్నారన్నారు. రామన్నపేట ప్రాంత ఉద్యమంలో గత ముప్పై సంవత్సరాలుగా పేద ప్రజలు, కూలీలు, వృత్తిదారుల సమస్యలపై నిర్వహించిన అనేక ఉద్యమాల్లో పిట్టల శ్రీనివాస్ పాత్ర వెలకట్టలేనిదన్నారు. పార్టీలో ఏ భాద్యత వచ్చినా నిస్వార్థంగా, నిజాయితీగా నిర్వర్తించేవాడని ఆయన తెలిపారు. అన్ని ప్రజా సంఘాలు నిర్వహించే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సమస్యల సాధనకై పాటుపడ్డారన్నారు. కుటుంబ భారాన్ని మోస్తూ ప్రజల సమస్యలను తన సమస్యగా బావించి ప్రజల కోసం పనిచేసిన పిట్టల శ్రీనివాస్ ఆశయ సాధనకోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఎర్ర జెండా ముద్దుబిడ్డ అయినా శ్రీనివాస్ మరణం పార్టీకి, ప్రజాసంఘాల ఉద్యమానికి తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీనివాస్ కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలిపారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ పిట్టల శీను మనతో లేడు, మనతో కలిసి రాడు అనే మాటలను, బావనను జీర్ణించుకోలేకపోతున్నానని ఆయన దగ్గ స్వరంతో అన్నారు. కడదాకా మంచి కమ్యూనిస్టుగా కొనసాగిన శ్రీను నేటి కార్యకర్తలకు, నాయకులకు స్ఫూర్తిదాయకమని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సంతాప సభలో కళాకారులు ఆయనను జ్ఞాపకం చేస్తూ ఆయన ఉద్యమ రీతిని గుర్తు చేసుకుంటూ పాటలు పాడారు. జానపద కళాకారుల పాటలు వింటున్నంతసేపు ఆయన బంధువులు, స్నేహితులు కన్నీరు పెడుతూ కనిపించారు. కళాకారుల డప్పు వాయిద్యాల, దరువుల మధ్య బాణాసంచా కాలుస్తూ పార్టీ పట్టణ, మండల కమిటీ ఆధ్వర్యంలో అంతిమయాత్ర అశ్రునయనాల మధ్య ఘనంగా నిర్వహించారు.అంతిమయాత్రలో పాల్గొన్న కేంద్ర, రాష్ట్ర, జిల్లా పార్టీ బాధ్యులు, నాయకులు శ్రీనివాస్ పాడే మోస్తూ తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశం, ఎన్‌పీఆర్డీ జిల్లా కార్యదర్శి వనం ఉపేందర్, ఐలు జిల్లా నాయకులు మామిడి వెంకట్ రెడ్డి, పట్టణ కార్యదర్శి గాదె నరేందర్, నాయకులు బడుగు రమేష్, ఎర్రోళ్ల నరసింహ, అవాజ్ కమిటీ నాయకులు మీర్ ఖాజా అలీ, నాయకులు కందుల హనుమంతు, కూరెళ్ల నర్సింహాచారి, భావండ్ల పల్లి బాలరాజు, గొరిగె సోములు, బల్గూరి అంజయ్య, నీల అయిలయ్య, పాల్వంచ జగతయ్య, ఆముద అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పించిన వివిధ పార్టీల నాయకులు...

సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు పిట్టల శ్రీనివాస్ మృతి చెందడంతో శుక్రవారం వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండి జమీరోద్దీన్, మాజీ సర్పంచ్ ఆకవరపు మధుబాబు, నాయకులు గోదాసు పృథ్వీరాజ్, ఎండి అక్రమ్, జెల్లా వెంకటేష్, మాజీ ఎంపీటీసీ సాల్వేరు రోజా లింగం, కొమ్ము శేఖర్, గర్కుసత్యనారాయణ, బీఆర్ఎస్ ండల కార్యదర్శి పోచబోయిన మల్లేశం, మాజీఎంపీటీసీ సాల్వేరు అశోక్, జాడ సంతోష్, మిర్యాల మల్లేష్, సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ, ముత్తయ్య, భగవంతం, బీజేపీ దళిత మూర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ నకిరేకంటి మొగులయ్య, నాయకులు బండ మధుకర్ రెడ్డి దావునూరి వెంకటేశం, టిడిపి నాయకులు మీర్జా ఫజల్ బేగ్, ఉప్పల ప్రభాకర్ పాల్గొన్నారు.

సెంట్రల్ గవర్నమెంట్ ఏఎస్ఓ బృందానికి సన్మానం

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలం మల్లాపురం, గత నెల 29 నుండి ఐదు రోజులపాటు క్షేత్రస్థాయిలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అధ్యాయనం చేసిన సెంట్రల్ గవర్నమెంట్ ఏ ఎస్ఓ బృందానికి మాజీ ఎంపీటీసీ విజయ వీరయ్య, అధికారులు సన్మానం చేశారు.ఏఎస్ఓ బృందం వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేయబడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు సంబంధించి ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్వాడీలు, గ్రామ పంచా యతీ కార్యాలయాలు, వైద్య సేవలు, పనితీరుపై అధ్యయన అనుభవాలను బృందం సభ్యులు తెలిపారు. గ్రామస్థాయిలో మొక్కల పెంపకం, పచ్చదనం, గ్రామ పంచాయతీల నిర్వహణ, ప్రతి గ్రామంలో ట్రాక్టర్ ట్రాలీల ద్వారా ఇంటింటా తడి పొడి చెత్త సేకరణ, డంపింగ్ యార్డులు, కంపోస్ట్ షెడ్లు నిర్వహణ, వైకుంఠధామాలు బాగున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఆసరా పెన్షన్లు అందుతున్నాయని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో సమావేశాలు కావడం జరిగిందని, ఉపాధిహామీ పనులు, కూలీల చెల్లింపులు బాగున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.



ఎస్సీ వర్గీకరణ అమలుపై సీఎం హామీని స్వాగతిస్తున్నాం

నవతెలంగాణ-రామన్నపేట



ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు వెలువడగానే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ప్రస్తావిస్తూ అమలు చేస్తామని హామీ ఇవ్వడం స్వాగతీయం, హర్షణీయమని కాంగ్రెస్ యువజన నాయకులు నోముల ప్రవీణ్ అన్నారు.శుక్రవారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని తెలిపారు.తీర్పు వచ్చిన వెంటనే అమలు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఎన్నో ఏండ్లుగా ఎస్సీ వర్గీకరణపై పోరాటం చేస్తే నేటికీ తుదిఫలితం రావడం సంతోషంగా ఉందన్నారు.

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

నవతెలంగాణ-భూధాన్‌పోచంపల్లి

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరు బాధ్యత అని 11వ వార్డు కౌన్సిలర్ కుడికాల అఖిల బలరాం అన్నారు శుక్రవారం పట్టణ కేంద్రంలో 11వ వార్డులో డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డులలో పర్యటించి ప్రజలకు సీజన్ వ్యాధులపై అవగాహన కల్పిస్తూ ఇండ్లలోని డ్రమ్ములలో నిల్వ ఉన్న నీటిని పారబోయించారు.ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్స్, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



పాఠశాలకు జెల్ల పరమేష్ యువసేన బ్యాండు డ్రమ్స్ బహూకరణ

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం భేగంపేట ఉన్నత పాఠశాలకు జెల్ల పరమేష్ యువసేన అధ్యక్షులు జెల్ల పరమేష్‌గౌడ్ శుక్రవారం బ్యాండ్ డ్రమ్స్‌ను బహూకరించారు.ఈ కార్యక్రమంలో భేగంపేట ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శోభ, జెల్ల పరమేష్ యువసేన సభ్యులు నగేష్ సుదగాని రాజు, శేఖర్, కృష్ణ, డీకొండ నరేష్, కమలాకర్, ప్రసాద్, బాలస్వామి, గణేష్, భాస్కర్, కర్నాకర్ పాల్గొన్నారు.



విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు పంగ రవి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆ సంఘం ఆధ్వర్యంలో ఆలేరు మండలకేంద్రంలో శుక్రవారం బస్టాండ్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు విద్యార్థులతో కలిసి హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు బూడిద శ్రవణ్‌కుమార్,జిల్లా నాయకులు తుంగ శ్రవణ్‌కుమార్,బరిగే శివప్రసాద్, కొత్తపేట మహేష్, కొల్లూరు బాబు పాల్గొన్నారు.

మొక్కలు నాటండి..పర్యావరణాన్ని కాపాడండి

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

భువనగిరి పట్టణకేంద్రంలోని హనుమాన్‌వాడలో శుక్రవారం వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘం చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి.రామాంజులరెడ్డి, వార్డు కౌన్సిలర్ దిడ్డికాడి భగత్, మెప్మా మహిళలు పాల్గొన్నారు.



వ్యవసాయరంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

- కలెక్టర్ హనుమంతు కే జెండగే

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి రైతులకు రుణ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని కలెక్టర్ హనుమంత్ కే.జెండగే బ్యాంకు ప్రతినిధులకు సూచించారు.శుక్రవారం కలెక్టర్ సమావేశం మందిరంలో జరిగిన బ్యాంక్ కన్సల్టేటివ్ కమిటీ జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.2024-25 సంవత్సరానికి సంబంధించి 5279 కోట్ల 34 లక్షలతో జిల్లా వార్షిక రుణ ప్రణాళికను కలెక్టర్ విడుదల చేశారు.అనంతరం మాట్లాడుతూ బ్యాంకర్లు అర్హులైన ప్రతి రైతుకు సకాలంలో రుణాలు అందించి ఆదుకోవాలని, రైతులు కూడా తమ పంట రుణాలను రెన్యువల్ చేయించుకుని పంట సాగుబడి పెట్టుబడికి తిరిగి రుణం పొందాలని సూచించారు. పి.ఎం.ఇ.జి.పి., పి.ఎం.ఎఫ్.ఎం.ఇ. రుణాలు లబ్దిదారులకు సకాలంలో అందించాలని సూచించారు.పాడి, మత్స్య పరిశ్రమలకు సంబంధించి లబ్దిదారులకు కిసాన్ క్రెడిట్ ఋణాలు సకాలంలో ఇవ్వాలని తెలిపారు. మహిళలను శక్తిమంతులను చేయడమే మహిళా శక్తి ముఖ్య ఉద్దేశమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ మేనేజర్ శివరామకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా పరిశ్రమల అధికారి రవీందర్, ఆర్బీఐ ఏజీఎం గోమతి, నాబార్డ్ డీడీఎం సత్యనారాయణ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కృష్ణ, జిల్లా వెనకబడిన తరగతుల అధికారి యాదయ్య, అధికారులు, వివిధ బ్యాంకర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.



ప్రజల సౌకర్యార్థం ప్రజాపాలన సేవా కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

ప్రజల సౌకర్యార్థం జిల్లా కలెక్టరేట్ సముదాయంలో ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రారంభించామని కలెక్టర్ హనుమంతు కె.జెండగే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే మున్సిపల్ పట్టణాలతో పాటు, అన్ని మండల కేంద్రాలలోని ఎంపీడీఓ కార్యాలయాలలో ప్రజా పాలన సేవా కేంద్రాలు అందుబాటులో ఉన్నాయన్నారు.వివిధ పనుల నిమిత్తం, సమస్యలు విన్నవిస్తూ అర్జీలు సమర్పించేందుకు అనునిత్యం కలెక్టర్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు సైతం ప్రజాపాలన సేవా కేంద్రం అందుబాటులో ఉండాలని భావించి దీనిని ఏర్పాటు చేశామన్నారు.డేటా సవరణ కోసం వచ్చే దరఖాస్తుదారులు తమ వెంట రేషన్ కార్డ్, ఆధార్ కార్డు, విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నెంబర్, గ్యాస్ కనెక్షన్ నెంబర్, ఎల్.పీ.జీ కస్టమర్ ఐడీ మొబైల్ నెంబర్ తమ వెంట తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రణాళిక అధికారి జి.వెంకటేశ్వర్లు, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్యాంసుందర్, జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారి యాదయ్య, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కృష్ణ పాల్గొన్నారు.

'ఎస్సీ వర్గీకరణతోనే సామాజిక న్యాయం'

నవతెలంగాణ-మోత్కూర్

ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు వెలువరించడం హర్షణీయమని కాంగ్రెస్ మున్సిపల్ నాయకులు కూరెళ్ల ఉప్పలయ్య అన్నారు. శుక్రవారం అయన విలేకర్లతో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ ఉపకులాలకు విద్య ఉద్యోగాల్లో అన్యాయం జరుగుతుందన్నారు.ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ అందుకోసం అవసరమని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రక ఘట్టమన్నారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

పైప్‌లైన్ లీకేజీకి మరమ్మతులు చేయించిన చైర్మెన్

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి మండలం పరిధిలోని అనంతారం చౌరస్తా వద్ద కొన్ని సంవత్సరాల నుండి భువనగిరి మున్సిపల్‌కు సంబంధించి కృష్ణావాటర్ పైపులైన్ లీకేజీ అవుతుందని అనంతారం గ్రామస్తులు డయల్ యువర్ చైర్మెన్ ప్రోగ్రాంలో ఫిర్యాదు చేయడంతో చైర్మెన్, కమిషనర్ వెంటనే స్పందించి శుక్రవారం మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు మరమ్మతులు చేయించారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ రామాంజులరెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ కూరవెంకటేశ్, అనంతారం మాజీ ఉపసర్పంచ్ విఠల్.వెంకటేశ్, మహేష్, పాండు, వంశీ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శనివారం | ఆగస్టు 03, 2024 | www.navatelangana.com

పలువురికి ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాన-చిట్యాల



ఇటీవల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన సుంకరబోయున కమలమ్మ , జిట్టగోని మల్లమ్మ, లింగాల లింగమ్మ మృతిచెందారు. వారి కుటుంబాలకు గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మెన్ గుత్తా అమిత్ రెడ్డి శుక్రవారం రూ.10వేల చొప్పున ఆర్థిక సహాయం పంపిచ్చి తన ప్రగాఢ సంతానం తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొనేటి యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు, ఉయ్యాల నరేష్, జనపాల శ్రీను, బొడ్డు శ్రీను, మర్రి రమేష్, మేడబోయున శ్రీనివాస్, పందుల గోపాల్, బొంగు శంకర్,బోయ స్వామి, చెరుకు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

పట్టపగలే దొంగతనం

- 36 తులాల వెండి, రూ.10 వేల నగదు చోరీ

నవతెలంగాణ-నేరేడుచర్ల



నేరేడుచర్ల పట్టణంలో పట్టపగలే ఇంటికి వేసిన తాళం పగులగొట్టి గుర్తుతెలియని అగంతకుడు చోరీకి పాల్పడిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో గల రామాపురం రోడ్డులో రావిరాల భ్రమరాంబ గృహానికి వేసి ఉంచిన తాళాన్ని పగలగొట్టడంతో పాటు ఇంటిలో ఉన్న బీరువా తెరిచి అందులో దాచిఉంచిన 36 తులాల వెండి రూ10 వేల నగదు దోచుకెళ్లినట్లు బాధితురాలు తెలిపింది. తాను పనిమీద బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాగా ఇంటికి వేసిన తాళంతో పాటు ఇంటిలో ఉన్న బీరువా పగులగొట్టి గుర్తుతెలియని దొంగ బీరువాలో దాచి ఉంచిన బంగారం, నగదు దోచుకెళ్లినట్లు తెలిపి వాపోయింది. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

దేవరకొండ మునుగోడు నియోజకవర్గ భూములకు సాగునీరు ఇవ్వాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-దేవరకొండ



నిత్యము కరువు కాటకాలకు గురవుతూ మునుగోడు ,దేవరకొండ ప్రాంతాలకు సాగునీరు అందించుటకు సంబంధిత ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారంన దేవరకొండలో జరిగిన నియోజ కవర్గంలోని ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుండి పాలకుల నిర్లక్ష్యం మూలంగా దేవరకొండ, మునుగోడు ప్రాంతాలలోని భూములన్నీ సాగునీరు లేక బీడుగా మారాయని, పనులు లేక ప్రాంతంలోని పేదలు, కూలీలు బ్రతుకుతెరువు కోసం వలస బాట పడుతున్నారన్నారు. ఇప్పటివరకు పరిపాలించిన పాలకులకు వలసలను నివారించాల్సిన కనీస చిత్తశుద్ధి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. నిత్యము కరువు కాటకాలకు గురవుతూ ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలుగా దేశంలోనే మునుగోడు అగ్రభాగాన ఉందని, వెంటనే సంబంధిత ప్రాజెక్టులను పూర్తి చేసి ఆ ప్రాంత ప్రజలను ఆదుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. 2016లో జీవో ఎంఎస్ నెంబర్ 107 ద్వారా అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం డిండి ఎత్తిపోతల పథకానికి రోజుకు అర టీఎంసీ చొప్పున 60 రోజులలో, 30 టీఎంసీల నీరు జిల్లాలోని సింగరాజుపల్లి, గొట్టిముక్కుల, చింతపల్లి లక్ష్మణాపురం, శివన్న గూడెం రిజర్వాయర్లు నింపి సాగునీరు అందించడం ద్వారా మునుగోడు, దేవరకొండ ప్రాంతాలను వ్యవసాయ రంగానికి నీరు అందించి అభివృద్ధి చేయాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రిజర్వాయర్లకు సంబంధించిన పనులు కొంతమేరకు జరిగిన కీలకమైన డిపిఆర్‌ను ఆమోదించకపోవడం వలన సుమారు 27 కిలోమీటర్ల కాలువని తవ్వే పనులకు సంబంధించిన పర్యావరణ అనుమతుల కోసం లేఖలు రాయకపోవడం ద్వారా ఆ ప్రభుత్వం తీవ్రమైన తప్పిదానికి పాల్పడిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని వెంటనే ఆమోదించి పర్యావరణ అనుమతుల కోసం లేఖలు రాసి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వం మాదిరిగా ఈ ప్రభుత్వం ప్రాజెక్ట్ రిజర్వాయర్ పనులు నిధుల కేటాయింపు విషయములో నిర్లక్ష్యం చేస్తే, ప్రజల నుండి తిరుగుబాటు ఎదురుకోవలసిన పరిస్థితి వస్తుందని తెలిపారు. సీఎం ప్రాజెక్టు పూర్తి చేయటానికి కావలసిన ప్రత్యేక నిధులు కేటాయించి వివక్షతకు గురవుతున్న దక్షిణ తెలంగాణను ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు.దేవరకొండ, మునుగోడు ప్రాంతాలకు సాగు తాగునీరు ప్రాజెక్టులు సాధించే వరకు జరిగే పోరాటాలలో రైతాంగం పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారీ ఐలయ్య, జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్, నల్ల వెంకటయ్య, చింతపల్లి మండల కార్యదర్శి ఉడు గుండ్ల రాములు, బిజిలీ లింగయ్య, ఎండి సర్దార్, పోలే యాదయ్య ,యాదగిరి, ఎండి రహీం, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ శక్తులకు కొమ్ముగాస్తున్న కేంద్ర ప్రభుత్వం

నవతెలంగాణ-మునుగోడు



కాకులను కొట్టి గద్దలకు వేసిన చందంగా కేంద్ర ప్రభుత్వం రైతులను విస్మరించి కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్నదని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి గుర్ర రామచంద్రం అన్నారు. శుక్రవారం కేంద్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం కేటాయించిన బడ్జెట్కు నిరసనగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వామపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపి బడ్జెట్ పత్రంను కాల్చివేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2024-2025 బడ్జెట్లో రైతులకు అనుకూలమైన బడ్జెట్ పెట్టలేదని మండిపడ్డారు. కేంద్రంలో బిజెపి మును ముందు ఇలాంటి బడ్జెట్‌లు పెడితే రైతులు, రైతు కూలీలు తీవ్రంగా నష్టపోయి రాబోవు రోజుల్లో రైతులు వ్యవసాయం కూడా చేయలేని పరిస్థితి దాపరిస్తుందని అన్నారు . రైతులే అన్న మో రామచంద్ర అంటూ బాధపడాల్సి వస్తుంది అని అన్నారు . కేంద్రంలో పరిపాలిస్తున్న నరేంద్ర మోడీ సాధారణ ప్రజలను మోసం చేసి వీరు నుండి పన్నులు వసూలు చేసి కార్పొరేట్ శక్తులకు ఆదాని, అంబానీ లకు కట్టబె డుతున్నారని ఆరోపించారు, ఇలాంటి బడ్జెట్లపై రైతులు రైతు కూలీలు రైతు సంఘాలు ప్రజలు ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, సీపీఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మిరియాల భరత్, సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు, ఏర్పుల యాదయ్య, తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బండమీది యాదయ్య, మందుల పాండు, వ్యవసాయ కార్మిక జిల్లా కార్యదర్శి బొలుగురి నరసింహ, బొట్టు శివకుమార్, యాస రాణి శ్రీను ,సాగర్ల మల్లేష్, యువజన నాయకులు బండారు శంకర్ దుబ్బ వెంకన్న కురుమర్తి ముత్తయ్య ఎస్ఆర్ఎన్ శీను వరికుప్పల ముత్యాలు హనుమయ్య తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయుల పదిహేనేళ్ల కలను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

- ఆత్మీయసమ్మేళనంకు వెళ్లే ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే బిఎల్ఆర్

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఉపాధ్యాయుల పదిహేనేళ్ల కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. హైదారాబాద్ లాల్ బహదూర్ స్టేడియం నందు పదోన్నతి పొందిన ఉపాధ్యాయులతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనం, ముఖాముఖి కార్యక్రమానికి శుక్రవారం ఉదయం స్థానిక ఎన్ఎస్పి క్యాంపు రాజీవ్ స్టేడియం నుండి బయలుదేరిన మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గం ఉపాధ్యాయుల వాహనాలకు పచ్చజెండా ఊపి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నుంచి గత పదేళ్ల పాలనలో ఉపాధ్యాయులకు జరిగిన అన్యాయాన్ని, వారు ఎదుర్కొన్న ఇబ్బందులను గ్రహించిన రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 30 వేల మంది ఉపాధ్యాయులకు పదొన్నతులు ఇచ్చి వారికి అండగా నిలిచిందన్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను మెరుగు పరచాలంటే ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమని వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలని వారికి అండగా నిల్చుంటే వారి బాధ్యతలు కూడా సక్రమంగా నిర్వర్తిస్తారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఉపాధ్యాయులకు న్యాయం చేసారని ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులకు మున్సిపల్ కమిషనర్ ఎండి. యూసుఫ్ ఆధ్వర్యంలో టిఫిన్ ఏర్పాటు చేశారు. మధ్యాహ్న భోజనం చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేశారు, తిరిగి వచ్చే సమయంలో చౌటుప్పల్ లోనే రాత్రి భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ, అడవిదేవులపల్లె, మాడ్గులపల్లి ఎంపీడీఓలు ఎం.శేషగిరిశర్మ పి.కరుణాకర్ రావు, ఎంఈఓ ఎం.బాలాజీనాయక్, మున్సిపల్ కౌన్సిలర్లు కొమ్ము శ్రీనివాస్, చల్లా నాగమ్మ వెంకన్న, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు టీ.అర్జున్, నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

అమరుల ఆశయాల కోసం ఉద్యమించాలి

- చౌగాని సీతారాములు

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్



కల్లుగీత కార్మికుల హక్కుల కొరకు పోరాడి అమరులైన సంఘం నాయకులను యాది చేసుకుంటూ వారి ఆశయ సాధనకు, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలకు ఉద్యమించాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని సీతారాములు అన్నారు. శుక్రవారం అమరుల యాదిలో గీతన్నల చైత న్యయాత్ర నల్లగొండ మండలంలోని చందనపల్లి గ్రామంలో కొనసాగింది. తెలం గాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండా వెంకన్న అధ్యక్షతన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కల్లుగీత కార్మికుల హక్కుల కొరకు పోరాడి అమరులైన సంఘం నాయకులను యాది చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఈనెల 2 నుండి 18 వరకు(సర్దార్ సర్వాయి పాపన్న 374 వ జయంతి) అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర ప్రతి సంవత్సరం లాగానే అన్ని మండల కేంద్రాల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గీతా కార్మికులకు పిలుపునిచ్చారు. జిల్లా గౌరవ అధ్యక్షులు పామ నగుళ్ల అచ్చాలు మాట్లాడుతూ హైరాజు మామలాలకు వ్యతిరేకంగా పోరాటం చేసి సొసైటీలు ఏర్పాటు చేసుకోవడం నౌకరినామా లాంటి చట్టాలను రద్దు చేయించడం ఎక్స్గ్రేషియా, చెట్ల పెంపకానికి భూమి, పెన్షన్ తదితర హక్కులు సాధించుకున్న చరిత్ర కల్లుగీత కార్మిక సంఘానిదని దానికి నాయకత్వం వహించిన బొమ్మ గాని ధర్మాభిక్షం, ఎస్సార్ దాట్ల, తొట్ల మల్సూరు, బైరు మల్లయ్య, చిన్న మల్లయ్య, వర్దల్లి బుచ్చి రాములు, వేముల నాగయ్య లాంటి ఎందరో అమరవీరులు ఉన్నారనీ పేర్కొన్నారు. వారిని స్మరించుకుంటూ నేటి తరానికి వారి త్యాగాలను తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో గీత కార్మికులు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు ఉప్పల గోపాలు, కనగల్ మండల అధ్యక్షుడు ఎస్. యాదయ్య, పెద్ద వెంకటయ్య, వెంకన్న, రమేష్, మల్లయ్య, లింగయ్య ఆగయ్య లక్ష్మయ్య, నరసింహ, పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాట ధ్రువతార కాచం కృష్ణమూర్తి

- ఆయన స్ఫూర్తితో భూ పోరాటాలకు సిద్ధం కావా
- వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు వ్యవసాయ కార్మిక సంఘ నేత కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి పోరాట స్ఫూర్తితో ప్రజలు భూ పోరాటానికి సిద్ధం కావాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య పిలుపునిచ్చారు. కాచం కృష్ణమూర్తి 18వ వర్ధంతిని శుక్రవారం నల్లగొండ దొడ్డి కొమరయ్య భవన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణమూర్తి దోపిడీ పీడన అణచివేతకు వ్యతిరేకంగా జరిగిన మహత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పేదల కోసం, కూలీల కోసం, రైతుల కోసం, భూమికోసం, భుక్తి కోసం, విముక్తి కోసం రాచరిక పాలన వ్యతిరేకంగా నల్లగొండ జిల్లాలో విరోచితంగా పో రాడారని కొని యాడారు. ఉమ్మడి జిల్లాలో అంతర్భాగంగా ఉన్న జనగాం తాలూకా కార్య చరణ ఆయన అంకిత భావానికి నిలువెత్తి నిదర్శన మన్నారు. అజ్ఞా తంలో రాగన్నగా పిల వబడ్డారని, ఆయన ఒక పోరాట దిక్సూచిగా పేరుపొందిన నాయకుడి గా, విప్ల వోద్యమంలో అలుపెరుగని పోరాట యోధునిగా ఉన్న కాచం కృష్ణమూర్తి ఆశయ సాధన కోసం నేటి యువతరం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సిహెచ్. లక్ష్మీనారాయణ,జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, ప్రజాసంఘాల నాయకులు పుచ్చకాయల నర్సిరెడ్డి, బొల్లు రవీందర్, శివ, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారి ఎయిమ్స్ వద్ద వేగనియంత్రణ చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-బీబీనగర్



బీబీనగర్-హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారి బీబీనగర్ ఎయిమ్స్ వద్ద వాహనాల వేగ నియంత్రణ కోసం చర్యలు చేపట్టాలని ఎయిమ్స్ ఆస్పత్రికి వచ్చే రోగులు, ప్రజలు కోరుతున్నారు. ఆస్పత్రికి నిత్యం రోజు వేల సంఖ్యలో ప్రజలు ఉద్యోగులు వస్తూ పోతుంటారు. ఈ క్రమంలో ఆస్పత్రికి వెళ్లే సమయంలో జాతీయ రహదారి దాటేటప్పుడు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు అనేకం ఉన్నాయి. ప్రమాదం జరిగినప్పుడు మాత్రమే పోలీసులు అధికారులు హడావిడిగా వాహనాల నియంత్రణ చేపట్టి మరుసటి రోజుకే చేతులు దులుపు కుంటున్నారని ప్రజలు వాపోయారు. ఈ విషయంపై స్థానిక ప్రజలు గతంలో ఎయిమ్స్ అధికారులకు, జాతీయ రహదారి అధికారులకు తెలిపిన ప్రయోజనం లేకుండా పోయిందన్నారు.కొద్ది రోజుల తర్వాత టోల్ ప్లాజా నిర్వాహకులు దాతల సహకారంతో రహదారిపై భారీకేడ్‌లను ఏర్పాటు చేశారే కానీ వాటిని రాత్రి సమయంలో వాహనాలు ఢీ కొట్టి వెళ్లిపోవడంతో అవి పూర్తిగా విరిగి పోవడంతో వాటిని పోలీసులు రహ దారి పక్కన చెట్ల పొదల్లో పడేశారు. దీంతో యథావిధిగా వాహనాల వేగాన్ని నియ ంత్రించలేకుండా పో తుంది. ఎప్పుడు ఏ దారిన ప్రమాదం వస్తుందోనని బిక్కుబిక్కుమంటూ ప్రజలు తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని రహదారిని దాటుతున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. ముఖ్యంగా ఎయిమ్స్ ఆస్పత్రికి రోగులు వరంగల్, జనగామ, ఆలేరు, భువనగిరి ప్రాంతాల నుండి తమ ఆరోగ్య సమస్యల కోసం నిత్యం వందల సంఖ్యలో బస్సు ప్రయాణం ద్వారా వస్తూ రోడ్డు దాటుతున్నారు, ఈ క్రమంలో వృద్ధులు, మహిళలు, పిల్లలు, రోడ్డు దాటే సమయంలో ప్రమాదాలకు గురవుతున్నారు కాబట్టి ప్రజలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాన్నిది, కావున సంబందిత అధికారులు రహదారిపై రోడ్డు నియంత్రణకు కోసం శాశ్వతమైన పరిష్కారం చేపట్టాలని రానున్న రోజుల్లో ఆసుపత్రికి వచ్చే వారి సంఖ్య వేల సంఖ్యలో ఉంటుంది కానుక తక్షణమే చర్యలు చేపట్టాలని స్థానికులు, ప్రజలు కోరుతున్నారు.

ఎయిమ్స్ వద్ద ట్రాఫిక్ పోలీస్‌లను నియమించాలి
సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్



ఎయిమ్స్ ఆసుపత్రి వద్ద ట్రాఫిక్ పోలీసులను తక్షణమే నియమించాలి. ఏయిమ్స్ ఆస్పత్రికి వచ్చే ప్రజలకు, రోగులకు రహదారి దాటడం వారికి ప్రాణసంకటంగా మారింది. ఆరోగ్య సమస్యలపై ఆసుపత్రికి వస్తే ప్రాణాలు పోయే పరిస్థితి ఉంది.ఇకనైనా ప్రభుత్వ అధికారులు, రహదారి అధికారులు తక్షణమే స్పందించి రహదారిపై శాశ్వత వేగ నియంత్రణ చర్యలు చేపట్టి ట్రాఫిక్ పోలీసులను నియమించాలి.

సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ-చౌటుప్పల్



సీపీఐ(ఎం) మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపాలిటీలో నిర్వహించిన పోరుబాట కార్యక్రమంలో భాగంగా వచ్చిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వచ్చినటువంటి 21 సమస్యలపై మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకటేశ్వర్‌నాయక్‌కు వినతిపత్రం అందజేశారు.అనంతరం ఆ పార్టీ మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహా, జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా మాట్లాడారు. లింగారెడ్డిగూడెంలో స్మశాన వాటికకు సంబంధించి స్నానాల గదులు లేక మహిళలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. లింగోజిగూడెం గ్రామంలో సర్వీసు రోడ్డు, శ్మశానవాటిక స్నానాల గదులు, సీసీ రోడ్లు ఏర్పాటుచేయాలని డిమాండ్‌చేశారు. తంగడపల్లిలోని 15వ వార్డులోని ఎస్‌సీ కాలనీలో డ్రయినేజీ సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే డ్రయినేజీ నిర్మాణం చేపట్టాలని, సీసీ రోడ్లు ఏర్పాటుచేయాలని కోరారు. చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని నాగులకుంట సుందరీకరణ పనులను వెంటనే ప్రారంభించాలని, మినీ ఇండోర్ స్టేడియం, గాంధీ పార్కు అభివృద్ధి పనులను ప్రారంభించాలని డిమాండ్‌చేశారు. 10వ వార్డులో బీసీ కమ్యూనిటీ హాల్‌ను వెంటనే నిర్మించాలన్నారు.చౌటుప్పల్ పెద్దచెరువులోని శ్మశానవాటికకు వెళ్లేందుకు సీసీ రోడ్డు మంజూరైనప్పటికీ పనులు పెండింగ్‌లో ఉన్నందున తక్షణమే పనులు పూర్తిచేయాలని డిమాండ్‌చేశారు. పెద్దచెరువును మినీ ట్యాంక్ బండ్ చేయాలన్నారు. బంగారిగడ్డలోని స్మశానవాటికలో నిర్మించిన గదులను వెంటనే పూర్తిచేయాలన్నారు. అర్హులైన వారికి పింఛన్లు, రేషన్‌కార్డులు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. గతంలో దివీస్ పరిశ్రమ వారు ఉచిత మంచినీటి కోసం నిర్మించిన సెంటర్లను వెంటనే పునరుద్దరించి ప్రజలకు మంచినీటి అవకాశాన్ని కల్పించాలన్నారు.14వ వార్డులోని పాటిమీది ఆంజనేయస్వామి ఏరియాలో నాలుగు ఫీట్ల ఎత్తు మట్టిపోసి మట్టిపై నిర్మించిన మురుగుకాల్వ వల్ల ప్రజలకు ఉపయోగం లేదని, తక్షణమే అండర్ గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణం చేపట్టాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్, మున్సిపల్ కార్యదర్శివర్గ సభ్యుల ఆకుల ధర్మయ్య, కమిటీ సభ్యులు ఉష్కాగుల శ్రీనివాస్, రమేశ్, బత్తుల దాసు, గోశిక కరుణాకర్, బొడ్డు అంజిరెడ్డి, భావండ్లపల్లి స్వామి, ఎర్ర ఊషయ్య, పర్నె ధర్మారెడ్డి, బొమ్మకంటి కృష్ణ, నెల్లికంటి నర్సింహా, కలకుంట్ల శివ, తొర్పునూరి మల్లేశ్, చప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, గోశిక స్వామి, చీకూరి ఈదయ్య, మొగుదాల రాములు, దాసరి ప్రకాశ్, మహేశ్, గుణమోని రాములు, బత్తుల రమేశ్, యుగంధర్‌రెడ్డి, భావండ్లపల్లి భిక్షపతి పాల్గొన్నారు.

సెక్రెటేరియట్ ముట్టడిలో ...గుంటి మధుసూదన్‌రెడ్డి

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలం జాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచి తెలంగాణ రాష్ట్ర మాజీ సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్‌రెడ్డి శుక్రవారం పెండింగ్ బిల్లుల మంజూరు కోసం సెక్రెటరీ ముట్టడికి మాజీ సర్పంచులతో కలిసి బయలుదేరగా పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచుల సంఘం జేఏసీ చైర్మెన్ సర్వే యాదయ్యగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని పోలీసులచే ప్రభుత్వం అడ్డుకున్నారని, వెంటనే నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

జూడో పోటీల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి ప్రతిభ

నవతెలంగాణ-మోత్కూర్

ఇటీవల వరంగల్ లో జరిగిన రాష్ట్రస్థాయి జూడో పోటీల్లో మోత్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఎండీసీ విద్యార్థి ఊర మత్స్యగిరి, సిల్వర్ మెడల్ సాధించారు.అండర్ 19 వి భాగంలో రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థి మునుముందు ఉన్నత స్థానాలను సాధించాలని కళాశాల ప్రిన్సిపాల్ జి.ప్రభ జస్టిస్ అభినందించారు.

ఇయరింగ్ హెడ్స్ పంపిణీ

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

మండల పరిధిలోని కసరాబాదా రోడ్డులోని అపూర్వ బదురుల అండ్ మానసిక రెసిడెన్షియల్ పాఠశాలలోని బధిర విద్యార్థులకు రూ. 4లక్షల విలువగల రూపాయల ఇయరింగ్ హెడ్స్ ఆశ్రయ్ ఆకృతి సంస్థ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో 15 మంది విద్యార్థులకు శుక్రవారం పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సీనియర్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ అబ్దుల్ రహీం, డాక్టర్ ప్రవీణ్ రెడ్డి, సంస్థ సభ్యులు జేఎస్, సాయి ప్రసాద్ అపూర్వ బదిరుల పాఠశాల కరస్పాండెంట్ డి మదనాచారి, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యసాధనకు శ్రమించాలి: సీఐ

నవతెలంగాణ-నేరేడుచర్ల

విద్యార్థులు ఒక నిర్ణీతమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని సాధనకు కృషి చేయాలని హుజూర్నగర్ సిఐ చరమందరాజు అన్నారు. శుక్రవారం స్పందన జూనియర్ కళాశాలలో సైబర్ క్రైమ్ యాంటీ డ్రగ్, ఫోక్సు నేరాలపై అవగాహన సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. డ్రగ్స్ నివారణ కొరకు, నష్టాల పై అవగాహన కలగజేయడం కొరకు ప్రతి కళాశాలలో ఆంటీ డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రక్షణ పరమైన ఇబ్బందులు ఎదురైతే 100 కు డయల్ చేయాలని, సైబర్ నేరాలు ఎదురైతే 1930 డయల్ చేసి సహాయం కోరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సైదులు, కళాశాల కరస్పాండెంట్ ప్రవీణ్ రెడ్డి, కళాశాల అధ్యాపకులు అంజనేయులు, శ్రీనివాసచారి, లింగారెడ్డి, ప్రభాకర్, నగేష్, శ్రీను పోలీస్ సిబ్బంది విష్ణు పాల్గొన్నారు.

బీసీ సంఘం నాయకుడు మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల మునిసిపల్ కేంద్రంలో అనారోగ్యంతో శుక్రవారం మరణించిన బీసీ సంఘం నాయకుడు టి రామారావు మృతికి సంతాపం తెలియజేస్తూ ఆయన పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు, బీసీ నాయకులు శ్రీను, వెంకన్న ఉన్నారు.

శ్రీ తిరుమల నాథ స్వామి ఆలయ నూతన చైర్మెన్

- వైస్ చైర్మెన్ లు ప్రమాణం స్వీకారం

నవతెలంగాణ-పెద్దవూర



మండలంలోని కోనేటిపురం శ్రీ తిరుమల నాథ స్వామీ ఆలయం నూతన చైర్మెన్, వైస్ చైర్మెన్‌గా మండలంలోని కుంకుడు చెట్టు తండా పంచాయతీ పరిధిలోని బోనూతల గ్రామానికి చెందిన కల్లూరీ వెంకటేశ్వర్ రెడ్డి, దండు బిక్షంను గత కొద్ది రోజుల క్రితం మాజీ మంత్రి జానారెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం జిల్లా ఎండోన్మెంట్ ఇన్‌స్పెక్టర్ రమేష్ తిరుమలనాథ స్వామి ఆలయంలో వారితో పాటు ఆలయ కమిటీ సభ్యులు పగడాల మంగమ్మ,రమావత్‌లచ్చిరాం నాయక్, మెగావత్ దశరథ నాయక్, ప్రమాణ స్వీకారం చేయించి, ఘనసన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎండోన్మెంట్ జూనియర్ అసిస్టెంట్ యాదయ్య,సాగర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు పగడాల నాగరాజు మండల యూత్ నాయకులు నార్ల శ్రీనివాస్,మాజీ ఉపసర్పంచ్ పాకాల ఎల్లయ్య,పాకాల నాగరాజు,రమావత్ శ్రీను, పగడాల తిరుమల్,బాలు నాయక్, ఆలయ పూజారీ, రాయప్రోలు మురళీ కృష్ణ, బావోజీలు స్వామి,హనుమ నాయక్ పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రచార ఉద్యమం

నవతెలంగాణ-సూర్యాపేట

విద్యార్థులు, యువత భవిష్యత్తును నిర్వీర్యం చేస్తున్న గంజాయి, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా తెలంగాణ విద్యార్థి జనసమితి ఆధ్వర్యంలో ప్రచార ఉద్యమం చేయనున్నట్లు విద్యార్థి జనసమితి జిల్లా అధ్యక్షులు బొమ్మగాని వినయ్ గౌడ్ తెలిపారు. శుక్రవారం స్థానిక తెలంగాణ తల్లి విగ్రహంవద్ద ప్రచార కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆయన విడుదల చేసి మాట్లాడారు. తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జును ఆదేశం మేరకు ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. ఆగస్టు 6 జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకొని ఆ రోజు నుంచి ప్రారంభించి 100 రోజుల ఈ ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి జన సమితి నాయకులు శీలం గౌతం, వంశీ, రాజేష్, ప్రభాస్ ఉప్పి రాజు, ప్రభాస్, మహేష్,ఉమేష్, నవీన్ సంతోష్ సతీష్,అర్జున్ పాల్గొన్నారు.

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

నవతెలంగాణ-నేరేడుచర్ల

మండలంలోని దిర్శించర్ల గ్రామంలో శుక్రవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎన్. రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో తల్లిపాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. పుట్టిన వెంటనే అరగంటలోపు వీలైనంత తొందరగా ముర్రుపాలు బిడ్డలకు ఇప్పించాలన్నారు. ఇవి పిల్లలకు టీకాలా పనిచేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఎలిజిబెత్ ,వెంకటరమణ చంద్రకళ , జానమ్మ, స్వరూప ఆశాలు మాధవి, రాజశ్రీ పాల్గొన్నారు.

ట్రాఫిక్ పోలీసులను అభినందించిన రాచకొండ కమిషనర్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



యాదాద్రి భువనగిరి జిల్లాలో చౌటుప్పల్ యాక్సిడెంట్ అనంతరం హైవేను ఊడ్చి, ట్రాఫిక్‌ను వెంటనే సరిదిద్దిన పోలీసులను శుక్రవారం రాచ కొండ కమిషనర్ సుధీర్ బాబు కమిషనర్ కార్యాలయంలో వారిని అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాచకొండపరిధిలోని చౌటుప్పల్‌లో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో రెండు లారీలు ఢీకొనడంతో ట్రాఫిక్ జామ్ అయి, బీరు సీసాలు, ఉల్లిపాయలు రోడ్డుకు అడ్డంగా చెల్లాచెదురుగా పడ్డాయన్నారు. పోలీసులు వెంటనే స్పందించి, వాహనదారులకు, ఇతర వాహనాలకు ప్రమాదకరంగా మారిన బీరుసీసా గాజు ముక్కలను స్వయంగా తొలగించి, రోడ్డు శుభ్రం చేశార న్నారు. కాగా ఘటన జరిగిన వెంటనే వేగంగా స్పందించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించడంలో సమర్థవంతంగా పని చేసినందుకు రాచకొండ కార్యాలయంలో సదరు పోలీసు అధి కారులు, సిబ్బంది, ఇన్‌స్పెక్టర్ ఎం విజయ్‌మోహన్, ఏఎస్ఐ కే శ్రీనివాస్, హెడ కానిస్టేబుళ్లు ఎం వెంకట్‌రెడ్డి, ఎస్‌కె.వసియోద్దీన్, కానిస్టేబుళ్లు డి.శంకర్, కె.విజయ్‌కుమార్, డి.వీరభద్రయ్య, పి.శోభన్‌లను అభినందించి రివార్డులు అందజేశారు.

కందుకూరి ప్రవీణ్‌కు డాక్టరేట్

నవతెలంగాణ-తిరుమలగిరి



సామాజిక కార్యక్రమాలు స్థానిక సమస్యలపై పోరాడిన విధానానికిగాను ఆలూరి కల్చరల్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్ వారి ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గౌరవ డాక్టరేట్ అందించారని కందుకూరి ప్రవీణ్ అన్నారు. తాను చేసిన సామాజిక కార్యక్రమాలు, ప్రత్యేక తెలం గాణ ఉద్యమం, దళిత జాతి ఉద్యమాలు, డిల్లీ గ్యాంగ్ రేప్ ఘటనపై దీక్ష, కత్తి మహేష్, వేముల రోహిత్, అమ్రుత-ప్రణయ్ తదితర ఘటనలపై పోరాటం, కరోన సమయంలో ముస్లింలపై జరిగిన భావదారిద్రపుదాడిపై మరియు అనేక స్థానిక సమస్యలపై నేను మీ సహకారంతో స్పందించి పోరాడిన విదానానికి గాను ఆగస్టు 1న ఆలూరి కల్చరల్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్ వారి ఫ్రెండ్ షిప్ మినిస్ట్రీస్ మరియు ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ సంయుక్త ఆద్వర్యంలో గౌరవ డాక్టరేట్ అందజేశారన్నారు.

'సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి'

నవతెలంగాణ-నేరేడుచర్ల

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నేరేడుచర్ల మండల వైద్యాధికారిని డాక్టర్ పున్నా నాగిని అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టణంలోని రెండో వార్డు పరిధిలో హెల్త్ క్యాంపు నిర్వహించి మాట్లాడారు. రోగులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి, రక్త పరీక్షలు చేసి, అవసరమైన మందులు పంపిణీ చేశామన్నారు. ప్రజలందరూ మెడికల్ క్యాంపు ను వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్,రెండో వార్డ్ కౌన్సిలర్ రణపంగా నాగయ్య,భరత్, నాగేష్,రామ్ రెడ్డి,పీహెచ్సీ హెల్త్ సిబ్బంది, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని రెండో వార్డ్‌లో ఏర్పాటు చేసిన మెడికల్ హెల్త్ క్యాంపులో ఐక్య పాస్టర్స్ ఫెలో షిఫ్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు.

అంగన్వాడీ కేంద్రానికి చెత్తకుండీలు అందజేత

నవతెలంగాణ-తిరుమలగిరి

శుక్రవారం తిరుమలగిరి మున్సిపాలిటీ చైర్మెన్ శాగంటి అనసూయ రాములు ఆధ్వర్యంలో 8వ వార్డులోని అంగన్‌వాడీ కేంద్రంలో చెత్తకుండీలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీని పరిశుభ్రంగా మరియు దాని నివాసితులకు ఆరోగ్యంగా ఉండేలా చూసేందుకు కట్టుబడి ఉందని తెలిపారు. స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యాలను సాధించడంలో ఇది ఒక ముఖ్యమైన అడుగు అని ఈ ప్రాంతంలో పరిశుభ్రత మరియు పరిశుభ్రత నిర్వహణలో మునిసిపాలిటీకి సహకరించాలని నివాసితులందరికీ విజ్ఞప్తి చేసారు.

మాదక ద్రవ్యాలపై అవగాహనా సదస్సు



నవతెలంగాణ-చింతలపాలెం

మాదక ద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహనా సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్సై సైదిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని తమ్మారం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థులకు మాదక ద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే నష్టాల గురించి, చట్టపరమైన చర్యల గురించి అవగాహన కల్పించినట్టు తెలిపారు. అలాగే సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఎవరైనా ఏదయినా, ఆన్లైన్ మోసానికి లేదా సైబర్ నేరానికి గురి అయితే ఆలస్యం చెయ్యకుండా 1930కి కాల్ చెయ్యాలని, లేదా www.cybercrime.gov.inలో రిపోర్ట్ చేయాలన్నారు.

సురవరం ప్రతాపరెడ్డి పేరు ప్రతిపాదన హర్షణీయం

- తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనంతుల మధు

నవతెలంగాణ-సూర్యాపేట

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును సురవరం ప్రతాప రెడ్డి పేరుగా మార్చాలానే ప్రతి పదానను ముఖ్యమంత్రి ప్రకటించడం హర్షణీయమని తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనంతుల మధు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశంలో సీఎం స్వయంగా ప్రకటించి విపక్షాలు సహకరిస్తే పేరు మార్చుతామని ప్రకటించడన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. తెలంగాణ వనరుల దోపిడీకి, ఈ ప్రాంత ఉద్యోగాలను కొల్లగొట్టి, నీళ్ల దారిని మళ్లించి 1969లో ఉద్యమించిన తొలి దశ తెలంగాణ ఉద్యమకారులపై కాల్పులు జరిపి 369 మంది ఉసురు తీయడంతో పాటు అనేక మంది తొలి దశ ఉద్యమ కారులను జైలు పాలు చేసి తెలంగాణ తొలి దశ ఉద్యమన్ని ఉక్కు పాదం మోపి అణిచి వేయాలని కుట్ర చేసిన నాటి ముఖ్య మంత్రి కాసు బ్రాహ్మనంద రెడ్డి పేరుతో హైదరాబాద్ నగరం నడి బొడ్డున్న ఉన్న కెబిఆర్ పార్క్ విగ్రహాన్ని తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు.

క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయాలి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

క్షేత్ర స్థాయిలో అధ్యయనం చేసిన విషయాలను ప్రజలకు ఉపయోగపడేలా కార్యాచరణ ఉండాలని కలెక్టర్ హనుమంతు కే.జెండగే అన్నారు.శుక్రవారం సెంట్రల్ సెక్రటేరియట్ సర్వీసెస్ సంబంధించి 24 మంది అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్లు కలెక్టరేట్ కాన్ఫరెన్స్‌హాల్‌లో కలెక్టర్‌ను కలిశారు. గత నెల 29 నుండి ఈరోజు వరకు ఐదు రోజులపాటు జిల్లాలోని తుర్కపల్లి మండలం ధర్మారం, రాజపేట మండలం దూదివెంకటాపురం, యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్, మోటకొండూరు మండలం వరటూరు, రామన్నపేట మండలం ఇస్కిళ్ల గ్రామాలలో గ్రామానికి ఐదుగురు సభ్యులు చొప్పున ఐదు రోజులపాటు క్షేత్రస్థాయిలో వారు అధ్యయనం చేశామన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేయబడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు సంబంధించి ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్వాడీలు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, వైద్య



సేవలు, పనితీరుపై అధ్యయన అనుభవాలను బృందం సభ్యులు తెలిపారు. గ్రామస్థాయిలో మొక్కల పెంపకం, పచ్చదనం, గ్రామ పంచాయతీల నిర్వహణ, ప్రతి గ్రామంలో ట్రాక్టర్ ట్రాలీల ద్వారా ఇంటింటా తడి పొడి చెత్త సేకరణ, డంపింగ్ యార్డులు, కంపోస్ట్ షెడ్లు నిర్వహణ, వైకుంఠధామాలు బాగున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఆసరా పెన్షన్లు అందుతున్నాయని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో సమావేశాలు కావడం జరిగిందని, ఉపాధి హామీ పనులు, కూలీల చెల్లింపులు బాగున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారితో మాట్లాడుతూ ఐదు రోజుల పాటు మీరు గ్రామాలలో చేసిన అధ్యయనం పేద ప్రజలకు ఉపయోగపడేలా, వారికి లాభం చేకూర్చేలా కార్యాచరణ చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లాలో చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని వివరించారు.జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన మౌలిక వసతుల పనులను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎంఏ కృష్ణన్, జిల్లా పరిషత్ సీఈవో శోభారాణి, మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ప్రతినిధి పి వెంకటేశ్వర్లు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వెంకటేశ్వర్లు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్, జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి జైపాల్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అడిషనల్ డి.ఆర్.డి.ఓ. సురేష్, అధికారులు పాల్గొన్నారు.

ఆలయ నూతన కమిటీని సన్మానించిన జానారెడ్డి



నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని కుంకుడుచేట్టు తండా, తిరిమలగిరి సాగర్ మండలాల పరిధిలోని కోనేటిపురం శ్రీ తిరుమల నాథ స్వామీ ఆలయం నూతన చైర్మెన్ కల్లూరు వెంకటేశ్వర్ రెడ్డి, వైస్ చైర్మెన్ దండు బిక్షం ను శుక్రవారం నాగార్జున సాగర్‌లోని తన నివాసంలో మాజీమంత్రి కాంగ్రెస్ జాతీయ నాయకులు కుందూరు జానారెడ్డి సాధరంగా ఆహ్వానించి వారికీ ఘన సన్మానం చేశారు. ఈసందర్బంగా మాట్లాడుతూ కంగ్రాస్ పార్టీ మాటఇస్తే తప్పకుండ ఇచ్చిన హామీనీ అమలు చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కర్నాలింగారెడ్డి, డీసీసీ అధ్యక్షులు శ్రీ తిరుమల నాథ స్వామి ఆలయ కమిటీ చైర్మెన్ శంకర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ తుమ్మల పల్లి చంద్ర శేఖర్ రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు పగడాలమంగమ్మ,రమావత్ లచ్చిరాం నాయక్, సాగర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు పగడాల నాగరాజు మండల యూత్ నాయకులు నార్ల శ్రీనివాస్,మాజీ ఉపసర్పంచ్ పాకాల ఎల్లయ్య,పాకాల నాగరాజు,రమావత్ శ్రీను, పగడాల తిరుమల్,బాలు నాయక్, ఆలయ పూజారీ, రాయప్రోలు మురళీ కృష్ణ, బావోజీలు స్వామి,హనుమ నాయక్ లు ఉన్నారు.

వరద కాలువలో చెట్లను తొలగించి వెంటనే నీటిని విడుదల చేయాలి

నవతెలంగాణ-మాడుగులపల్లి



వరదకాలువలో చెట్లను తొలగించాలని, నీటిని విడుదలచేయాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మండలకేంద్రంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దేవి రెడ్డి అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఎండాకాలం సీజన్లో ఉపాధి హామీ కింద వరద కాలువలో ఉన్న చెట్లను,ముళ్ళ పొదలను తొలగించి ఉంటే ఈరోజు సాగర్ నుండి వరద కాలువలోకి నీరు చివరి ఆయకట్టు వరకు తొందరగా చేరే అవకాశం ఉండేదన్నారు. కానీ వరద కాలువలో చెట్లు, ముళ్ళపొదలు ఏపుగా పెరిగి నీరు రావడానికి చాలా ఇబ్బందిగా ఉందన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చెట్లను తొలగించాలని, వరద కాలువకు నీరు వదిలి చివరి ఆయకట్టు వరకు ఉన్న చెరువులను కుంటలను వెంటనే నింపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల కార్యదర్శి దేవి రెడ్డి మల్లారెడ్డి, మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ ,శ్రీకర్, సీతారాం రెడ్డి, చంద్రయ్య,భూపతి రెడ్డి వెంకట్ రెడ్డి,సైదిరెడ్డి, సైదులు,నాగయ్య, పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

పండ్ల తోటల సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం

- నల్లగొండ జిల్లాలో 389.70 హెక్టార్లలో పండ్ల తోటలు, కూరగాయల సాగుకు ప్రభుత్వం రాయితీలు
- ఈ నెల 10 వరకు దరఖాస్తులకు అవకాశం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నాన్ నాయకట్టు ప్రాంతమైన నల్లగొండ జిల్లాలో పండ్ల తోటలు, కూరగాయల సాగు చేసే రైతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. నల్లగొండ జిల్లాలో 357 హెక్టార్లలో పండ్ల తోటలు, కూరగాయలు సాగు చేసే రైతులకు రాయితీలు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. బొప్పాయి, అరటి, మామిడి, జామ, సీతాఫలం, నిమ్మ, బత్తాయి, డ్రాగన్ ఫ్రూట్, అవకాడో, ఆమ్లా, పనస, నేరేడు, చింత, హైబ్రిడ్ కూరగాయల విత్తనాల సాగుకు ప్రభుత్వం ఈ రాయితీలను కల్పించనుంది. 40 శాతం రాయితీని మూడు సంవత్సరాల పాటు ఇవ్వనున్నారు. ఈ రాయితీ రైతు ఖాతాలో నేరుగా జమ కానుంది. అంతేకాకుండా సబ్సిడీపై మొక్కలను, డ్రిప్ సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించనుంది. నీటి వినియోగం తక్కువగా ఉండే పండ్లతోటల సాగు వల్ల రైతుకు మంచి దిగుబడులు వచ్చి ఆర్థికంగా బలోపేతం ఈ అవకాశం ఉంటుందని ఉద్యానవన శాఖ అధికారులు చెబుతున్నారు. గత ప్రభుత్వం ఉద్యానవన శాఖను నీరుగార్చింద అన్న ఆరోపణలు ఉన్నాయి. సుదీర్ఘకాలం తర్వాత పండ్ల తోటల సాగుకు ప్రభుత్వం రాయితీలు అందించేందుకు నిర్ణయించడంతో జిల్లాలోని రైతులు పండ్లతోటలు, కూరగాయల సాగుపై ఆసక్తి చూపుతున్నారు.

ఉద్యాన పంటలకు సూక్ష్మ నీటి సేద్య పథకం అమలు...

ఈ ఆర్థిక సంవత్సరం 2024-25 ఆయిల్పామ్ పంటతో పాటు రాష్ట్ర ప్రభుత్వం పాత పద్ధతిలోనే మిగలిన ఉద్యాన పంటలకు కూడా డ్రిప్, స్పింకర్ల పథకం అమలు చేస్తుంది. ఈ పద్దతులో నీరు బొట్లు-బొట్లుగా మొక్కలకు అందుతుంది. ఈ బిందు సేద్యపద్ధతి ద్వారా ఒక ఎకరం విస్తీర్ణంలో వున్న నీటిని నాలుగు ఎకరాల వరకు సద్వినియోగంచేసుకొనవచ్చు. అరటి, మామిడి, బొప్పాయి, జామ, నిమ్మ ఆయిల్పామ్, మిరప, బత్తాయి, పూలుమరియు కూర గాయల పంటలకు తదితర పంటలకు అనుకూలం. యస్సి, యస్టి రైతులకు 100 శాతం, బిసి లకు 90 శాతం, ఇతరులకు 80 శాతం రాయితీ కల్పిస్తారు. విద్యుత్తు ఆదా జరిగి కలుపు నివారణ పూర్తిగా ఉంటుంది. నీరు తక్కువగా ఉన్న ప్రాంతాలకే కాకుండా, ఎక్కువ ఉన్న ప్రాంతలలో కూడ పంటలకు నీరు పారించ వచ్చు. దీంతో 30 నుండి 40 శాతం దిగుబడి పెరుగుతుంది. చీడపీడలు ఆశించవు.మొక్కలలో సూక్ష్మ వాతావరణం ఉండడం వలన ఎదుగుదల, దిగుబడులు, నాణ్యత ఉంటుంది. ఎగుడు దిగుడు నేలల్లో కూడ అన్ని మొక్కలకు సమానంగా నీరు అందించవచ్చు నీటిలో కరిగే ఎరువులు అనగా యూరియా, తెల్లపోటాష్ (సల్ఫేట్అఫ్ పోటాష్) లాంటి ఎరువులను ఈ పద్దతిలో పలు దఫాలు నీటితో పాటు మొక్క వేరు భాగానికి అందించడం వలన 90 శాతం ఎరువుల వినియోగం సక్రమముగా వుండును. అలాగే ఎరువుల యొక్క మోతాదును కూడ మాములు పద్దతి కంటే 50 శాతం తక్కువ వినియోగం ఉంటుంది. అన్ని రకాలుగా ఎరువులు, కూలీల ఖర్చు తగ్గుతుంది.

ఆగస్టు 10 వరకు గడువు...

జి. సంగీతలక్ష్మి (జిల్లా ఉద్యానవన శాఖ అధికారి నల్లగొండ)



పండ్ల తోటలు, కూరగాయల సాగుపై ఆసక్తి ఉన్న రైతులు ఉద్యానవన శాఖ నుండి రాయితీలు పొందేందుకు ఈ నెల 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలి. ఈ పథకం కింద రైతులకు వాటి సాగులో అయ్యే ఖర్చులో 40 శాతాన్ని రాయితీ వస్తుంది. సమగ్ర ఉద్యాన మిషన్ కింద కొత్త తోటల పెంపకానికి రాయితీని ఇవ్వడంతో పాటు మల్చింగ్ , పాత తోటల పునరుద్ధరణకు కూడా రాయితీలు ఇస్తున్నాం. ఆసక్తి ఉన్న రైతులు ఈ నెల 10వ తేదీలోగా ఆయా మండలాల ఉద్యానవన శాఖ అధికారులకు దరఖాస్తులు అందజేయాలి.

మరోసారి మానవత్వం చాటుకున్న ఎస్సై

నవతెలంగాణ -కొండమల్లేపల్లి

విధి నిర్వహణలో రహదారిపై పోలీస్ వాహనంలో అటుగా వెళుతున్న ఎస్సై రామ్మూర్తి రహదారి పక్కన లేవలేని స్థితిలో పడి ఉన్న 70ఏండ్ల వృద్ధుడిని చూసి చలించిపోయి మానవత్వంతో జీపు దిగి వృద్ధుడి వద్దకు వెళ్లి పలకరించారు. వృద్ధుడు మాట్లాడలేక, లేవ లేని స్థితిలో ఉండడంతో గమనించి ఎస్సై వెంటనే వృద్ధుడిని పోలీస్ సిబ్బందితో తమ పోలీస్ వాహనంలో ఎక్కించుకొని దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి ప్రాథమిక చికిత్స అందించారు. వృద్ధుడు పెండ్లి పాకల గ్రామ ఆచారిగా గుర్తించి తమ పోలీసు వాహనంలో వృద్ధుడిని పెళ్లిపాకల గ్రామానికి తీసుకెళ్లగా అక్కడ వృద్ధుడికి సంబంధించిన కుటుంబ సభ్యులు ఎవరూ లేకపోవడంతో బంధువుల ఇంటి వద్ద దించి వారికి ఆహారం, పండ్లు అందజేసి మరోసారి మానవత్వం చాటుకున్నారు. వారం రోజుల క్రితం ఓ మహిళ ఉరేసుకొని అపమారస్థితిలో ఉన్న మహిళను గమనించి వెంటనే పోలీసులు తమ వాహనంలో ఆస్పత్రికి తీసుకెళ్లి మహిళా ప్రాణాలు కాపాడారు. మరోసారి మానవత్వంతో ఎస్సై రామ్మూర్తి వృద్ధుడిని చేరదీసి స్వగ్రామానికి పంపిన ఫొటో వివిధ వాట్సాప్ గ్రూప్ లలో వైరల్ కావడంతో అదిచూసిన ప్రజలంతా మీ సేవలకు హ్యాట్సాఫ్ పోలీస్అంటూ అభినందిస్తూ పలువురు ఎస్సై రామ్మూర్తికి కృతజ్ఞతలు తెలిపారు.

తల్లిపాలపై అవగాహనా కార్యక్రమం

నవతెలంగాణ-మఠంపల్లి

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో తల్లిపాల ప్రాముఖ్యతపై శుక్రవారం అవగాహనా కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ మాట్లాడుతూ తల్లి పాలు బిడ్డకు అమృతంతో సమానం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

ఇంటింటా ఇన్నోవేటర్ దరఖాస్తు గడువు పొడిగింపు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఇంటింటా ఇన్నోవేటర్ 2024 కార్యక్రమం కోసం అప్లికేషన్స్ దరఖాస్తు చేసుకునే గడువును ఆగస్టు 10వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ ప్రకటిస్తోందని జిల్లా పౌర సంబంధాల అధికారి వెంకటేశ్వర్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆవిష్కర్తలు తమ ఎంట్రీలను ఆగస్టు 10 నువ్వు సమర్పించాలని, ఈ ఏడాది 6వ ఎడిషన్‌తో ముందుకు వచ్చిన ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం గ్రామీణ తెలంగాణాలో ఆవిష్కరణ, వ్యవస్థాపకతను పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకుందనీ, స్థానిక సవాళ్లకు పరిష్కారాలను తీసుకువచ్చే ఉద్దేశంతో, తమ ఆలోచనలతో సరికొత్త ఆవిష్కరణలు తయారు చేసిన ప్రజలను రాష్ట్ర ప్రజలకు పరిచయం చేస్తూ, ఆ ఆవిష్కరణలను ఆగస్టు 15న ప్రదర్శించే అవకాశాన్ని అందిస్తుందనీ తెలిపారు. గ్రామీణ తెలంగాణలో ఉన్న ప్రతి ఒక్క ఆవిష్కర్తను ఇంటింటా ఇన్నోవేటర్ కు దరఖాస్తు చేసుకోవాలని కోరామన్నారు.తమ అద్భుతమైన ఆలోచనలతో, స్థానిక సమస్యలకు ఆవిష్కరణలు తయారు చేసి ఆ సమస్యకు అడ్డుకట్ట వేసిన ప్రతి ఒక్క ఆవిష్కర్తను దరఖాస్తు చేసుకునేందుకు ఆహ్వానిస్తున్నాము.

సవాళ్లను పరిష్కరించే అత్యంత ఆశాజనకమైన పరిష్కారాలు ఆగస్టు 15, 2024న అవార్డులతో గుర్తించబడతాయి. ఈ సంవత్సరం మరిన్ని ఔత్సాహిక ఆవిష్కర్తలకు సమగ్ర మద్దతు అందించేందుకు తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ సిద్ధంగా ఉందన్నారు.ఈ సంవత్సరం ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం ఎన్నడూ లేని విధంగా విస్తృతమైన గ్రామీణ ఆవిష్కరణలపై దృష్టి సారించడమే కాకుండా మొత్తం 33 జిల్లాల్లోని 3 వేలకు పైగా గ్రామ పంచాయతీలకు, 550 మందికి పైగా ప్రభుత్వ అధికారులకు ఆవిష్కరణ సంస్కృతిపై అవగాహన కల్పించిందనీ, ఇంటింటా ఇన్నోవేటర్ కోసం దరఖాస్తు ప్రక్రియ చాలా సూలువుగా ఉంటుంది. ఆవిష్కర్తలు వాట్సాప్ ద్వారా 9100678543 కు దరఖాస్తులను సమర్పించవచ్చు. పేరు, వయస్సు, ఫోటో, వృత్తి, గ్రామం, మండలం, ఆవిష్కరణ పేరు, ఆవిష్కరణ గురించి 100 పదాల వివరణ, నాలుగు అధిక -రిజల్యూషన్ చిత్రాలు, రెండు వీడియోలు (2 నిమిషాలలోపు) పంపించాలని కోరారు.

కోర్టు ఏర్పాటుచేయాలని న్యాయవాదుల ధర్నా



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్‌లో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటుచేయాలని 11వ రోజు శుక్రవారం కోర్టు ముందు న్యాయవాదులు నల్లబ్యాడ్జీలు ధరించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడారు. అశాస్త్రీయమైన జీఓ 50ని రద్దుచేయాలని 11 రోజులుగా శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ రాధను కలిసి సమస్య వివరించి వినతిపత్రం ఇచ్చామని తెలిపారు. విచారించి సమస్య పరిష్కరిస్తామని అలోక్ రాధ తెలిపినట్టు పేర్కొన్నారు. అన్ని రకాల సౌకర్యాలు ఉన్న చౌటుప్పల్‌లో కాదని రామన్నపేటలో ఏర్పాటుచేయడం వల్ల కక్షిదారులు ఇబ్బందులకు గురవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి రాపోలు వేణు, ఉపాధ్యక్షులు తాడూరి పరమేశ్, కోశాధికారి పి.మహిపాల్‌రెడ్డి, ఎగ్జిక్యూటీవ్ మెంబర్ అల్లి స్వాతి, జక్కర్తి శేఖర్, సీనియర్ న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి, బాల్యం వెంకటాచలపతి, ఎస్ఆర్.బిక్షపతి, వాకిటి నర్సింహారెడ్డి, పి.బిక్షమయ్య, కానుగు వెంకటయ్య, పాల పరమేశ్, రవీందర్, ఎమ్‌డి.ఖయ్యుమ్ పాషా, శ్రీశైలం, అవ్వారు చైతన్య, జ్యోతి, భరత్ పాల్గొన్నారు.



లక్షలు పోశారు ..లక్షణంగా వదిలేశారు

నవతెలంగాణ-చండూరు

స్థానిక మున్సిపల్ కేంద్రంలోని మున్సిపల్ నూతన భవన నిర్మాణాన్ని శెనగకుంట కింది భాగంలో ఏడాదిన్నర క్రితం ప్రారంభించారు. రూ. 2 కోట్ల నిధులతో నిర్మాణం చేపట్టాల్సి ఉంది. ఏడాది కాలంగా భవనం అసంపూర్తిగానే ఉండిపోయింది. పిచ్చి మొక్కలు పెరిగి అధ్వానంగా మారింది. ప్రస్తుతం మున్సిపాలిటీ కార్యాలయాన్ని గ్రామపంచాయతీ భవనంలోనే నిర్వహిస్తున్నారు. ఇరుకైన గదులతో ఎందుకు సరిపోవడం లేదు. నూతన భవన నిర్మాణం జరిగితే కార్యాలయాన్ని మార్చాలని అధికారులు ఎదురుచూస్తున్నారు. వారి కోరిక ఇప్పట్లో తీరేలా కనబడటం లేదు. ఇప్పటివరకు నిర్మాణం కోసం 50 లక్షలు ఖర్చు చేశారు. పెట్టిన డబ్బులకు బిల్లులు రాకపోవడంతో సదరు గుత్తేదారుడు పనులను మధ్యలోనే నిలిపేశారు. అసలు ఈ నిర్మాణాన్ని పూర్తి చేస్తారా లేక అలాగే వదిలేస్తారా అనే అనుమానాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. నూతన భవన నిర్మాణాన్ని ఇక్కడ కాకుండా మరోచోటికి మారుస్తారు అనే వదంతులు కూడా వినిపిస్తున్నాయి. సరే మరొక చోటికి కార్యాలయ నిర్మాణాన్ని మారిస్తే మార్చారు. కానీ ఇప్పుడున్న అసంపూర్తి నిర్మాణాన్ని పూర్తి చేస్తే ప్రజా అవసరాల కోసం లేదా ఇతర ప్రభుత్వ కార్యాలయాల కోసం ఉపయోగపడుతుందని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ఉన్నతాధికారులు చండూరులో అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణాలను ఇతర ప్రభుత్వ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

వరిలో లింగాకర్షక బుట్టలపై అవగాహనా కార్యక్రమం

నవతెలంగాణ-రాజపేట

మండలంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీఎస్ఆర్ ఫండ్ సహకారంతో సేవా స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవసాయ శాఖ యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్య లో శుక్రవారం భారతీయ వరి పరిశోధనా సంస్థ నేరుగా విత్తే పద్ధతిలో వరి సాగు చేసే అభ్యుదయ రైతులకు మొగిపురుగుపై అవగాహన కల్పించారు. మొగిపురుగు పర్యవేక్షణ, నియంత్రణ కొరకు నెమ్మదిగా విడుదల చెసే ఎర కల్గిన లింగాకర్షక బుట్టలను రైతుల పొలాల్లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భారతీయ వరి పరిశోదన సంస్థ కీటక విభాగం శాస్త్రవేత్త డా.పద్మావతి రైతులకు సూచనలు చేశారు. ఖరీఫ్‌లో మొగిపురుగు ఉధృతి ఎక్కువగా ఉండే అవకాశం ఉందన్నారు.పురుగు వలన పంట దిగుబడిపై ప్రభావం చూపే అకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని నూతన పరిజ్ఞానంతో లింగాకర్మక బుట్టలను అబివృద్ధి



చేశామన్నారు. ఇవి పంట కాలం మొత్తం పురుగులఉధృతని తెలుసుకోవడం కోసం, నివారణ కోసం వాడుకొవచ్చని తెలియజేశారు. ఈకార్యక్రమంలో సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ రత్నాకర్,మండల వ్యసాయాధికారి మాధవి, విస్తరణ అధికారి అంజయ్య, గ్రామ రైతులు పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలు

నవతెలంగాణ-నాగారం

మండలంలోని డి.కొత్తపల్లి గ్రామంలో శుక్రవారం అంగన్వాడీ సెంటర్లో పోషణ్ అభియాన్‌లో భాగంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె దవాఖాన డాక్టర్ ఉదయ ప్రణవి మాట్లాడారు. తల్లిపాల ప్రాముఖ్యత తెలియజేసేందుకే తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ జి.లక్ష్మణ్ అంగన్వాడీ టీచర్లు సీతమ్మ, జయమ్మ, కాంతమ్మ ఆశ వర్కర్లు మట్టమ్మ, నాగమణి వీవికే రాణి పాల్గొన్నారు.

5వరకు రైతు బీమాకు దరఖాస్తులు

నవతెలంగాణ-నూతనకల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు బీమా పథకం కొరకు పట్టాదారు రైతులు ఈ నెల 5 లోపు తమ క్లస్టర్ పరిదిలోని రైతు వేదికలో దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి మురళి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకునే రైతు పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, నామిని ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్సులతో పాటు దరఖాస్తు ఫామ్‌ను రైతు వేదికలలో వ్యవసాయ విస్తరణ అధికారులకు అందజేయాలని కోరారు. ప్రతి ఒక్క రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రుణమాఫీ కాని రైతులు ధరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-చింతలపాలెం

రుణమాఫీ కాని రైతులు ధరఖాస్తు చేసుకోవాలని ఏఈఓ రియాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంతో పాటు, మండల పరిధిలోని దొండపాడు గ్రామంలోని రైతు వేదికలో రుణమాఫీ కాని రైతులందరూ ధరఖాస్తు చేసుకోవాలని, బ్యాంకులో పేరు తప్పులను, ఆధార్ నెంబర్, పేరు తప్పులను సవరణ చేసుకొని ధరఖాస్తు చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

బీసీ కులగణన చేయాలని ఆర్డీవోకి వినతి

నవతెలంగాణ-కోదాడరూరల్

బీసీ కులగణన చేయాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చపాల రామకృష్ణ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు ప్రకటిస్తామని కాంగ్రెస్ తమ మేనిఫెస్టోలో పెట్టిన డిమాండ్ విధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలంపల్లి సుధాకర్ గౌడ్ శుక్రవారం ఆర్డిఓకి డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందించి మాట్లాడారు. వినతిని అందజేసిన వారిలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలంపల్లి సుధాకర్ గౌడ్, బీసీ నాయకులు మేక నాగేశ్వరరావు, నవీన్ ముదిరాజ్, సతీష్ నాయుడు ఉన్నారు.

'యువత భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దు'



నవతెలంగాణ-వలిగొండ

నేటి యువత డ్రగ్స్, గంజాయికి బానిసై వారి భవిష్యత్‌ను నాశంన చేసుకోవద్దని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు కవిడే సురేష్ అన్నారు.శుక్రవారం ఆ సంఘం ఆధ్వర్యంలో 'డ్రగ్స్ వద్దు.. మన ఆరోగ్యమే ముద్దు' అనే పోస్టర్ ఆవిష్కరణ స్థానిక వలిగొండ ఎస్ఐ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక మంది విద్యార్థులు, యువత గంజాయికి బానిసలుగా మారి బంగారం లాంటి భవిష్యత్‌ను నాశనం చేసుకొని ఉన్నత చదువులకు, ఉద్యోగాలకు దూరమై కుటుంబాలకు భారంగా మారుతున్నారని తెలిపారు. డ్రగ్స్, గంజాయి వల్ల ఆరోగ్యాలు పాడవడమే కాకుండా కుటుంబానికి ఆర్థికపరంగా ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. గ్రామాలలో అనేక మంది యువత, విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ కు బానిసలుగా మారి ఆరోగ్యాలను పాడు చేసుకోవడమే కాకుండా చెడువ్యసనాలకు పాల్పడుతున్నారని తెలిపారు.డ్రగ్స్ గంజాయి కదలికలు కనిపించిన వెంటనే పోలీస్ యంత్రాంగానికి సమాచారం ఇవ్వాలన్నారు. డీవైఎఫ్ఐ చేసే కార్యక్రమానికి పోలీస్ యంత్రాంగం నుండి సహకారం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండలకార్యదర్శి ద్యానబోయినయాదగిరి,జిల్లా కమిటీసభ్యులుఎండి.సలీం,మల్లేశం,గణేష్, యువత, ,పోలీసు యంత్రాంగం పాల్గొన్నారు.

ఇంద్రపాలనగరంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సంబురాలు

నవతెలంగాణ-రామన్నపేట

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు సంచలనతీర్పు ఇచ్చిన నేపథ్యంలో న్యాయం, ధర్మం కోసం ఎన్నో ఏళ్లుగా పోరాటం చేసి విజయం సాధించామని ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి నల్లస్వామి మాదిగ అన్నారు. మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామ డాక్టర్ బీఆర్.అంబేద్కర్ చౌరస్తాలో సంబురాలు నిర్వహించి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలేశారు.మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. నాయకులు నల్ల స్వామి మాదిగ ఆధ్వర్యంలో కార్యకర్తలు బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఈర్లపల్లి మల్లయ్య, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు నల్ల శంకరయ్య, బిజెపి మండల అధ్యక్షులు పల్లపు దుర్గయ్య, మాజీ సర్పంచ్ కాటపల్లి యాదయ్య, సీనియర్ నాయకులు శివగళ్ళ ముత్యాలు, గర్దాస్ రవీందర్, సింగన బోయిన జంగయ్య, చిన్న లచ్చి చంద్రయ్య, నల్ల లింగస్వామి, నల్ల పరుశు రాములు, మంటి లింగస్వామి, గొల్లపల్లి యాదయ్య, నల్ల రామస్వామి, మండల జానయ్య, మంటి స్వామి, చిన్నపాక ప్రభాకర్, నల్ల యాదయ్య పాల్గొన్నారు.



ఊట్కూరి నర్సింహకు పరామర్శ

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ ఇటీవల చేతికి శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆయన్ను శుక్రవారం ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులపై అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఆయన వెంట వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చిట్టా రాములు, ఆత్మకూరు సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు మాజీ సర్పంచ్ అంజయ్య తదితరులు ఉన్నారు.

రైతు బీమా దరఖాస్తులు సమర్పణకు చివరి తేదీ ఆగస్టు 5

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రైతు బీమా దరఖాస్తులు సమర్పించేందుకు చివరి తేదీ ఆగస్టు 5 అని కోలనుపాక ఏఈఓ శివకుమార్ శుక్రవారం తెలిపారు.కొలనుపాక రెవెన్యూ గ్రామ పరిధిలో జూన్ నెల 28వ తేదీ వరకు భూమి భూమి రిజిస్ట్రేషన్ అయిన రైతులు, ఇంతవరకు పట్టా పాస్‌పుస్తకాలు వచ్చి రైతు బీమాకు దరఖాస్తు చేసుకోని రైతుల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించారు. అర్హులైన రైతులందరూ తప్పకుండా రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలంలోని భోగారం గ్రామంలో ఇటీవల మద్దెపూరి మల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ జిల్లా నాయకులు కూనూరు సాయికుమార్‌గౌడ్ ఆమె కుటుంబసభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం ఆమె కుమారుడు మద్దెపూరి ఐలయ్యకు రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కూనూరు సత్యనారాయణ, కూనూరు రాజు, కూనూరు బక్కులు, మద్దెపూరి ఐలయ్య, మద్దెపూరి పద్మయ్య, బద్దుల మల్లేశం, జెల్ల గోపాల్, గంజి నాగమల్లేష్, బైకాని నరేష్, మద్దెపూరి మల్లయ్య, మద్దెపూరి రాంప్రసాద్, బిఎస్ యాదవ్, లింగయ్య పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలు

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

మహిళా శిశు సంక్షేమ శాఖ, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వాస్పత్రులు, ప్రయివేట్ హాస్పిటల్లోనూ గర్భిణులు,బాలింతలకు తల్లిపాల ఆవశ్యకత గురించి డీడబ్ల్యూఓ కృష్ణవేణి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించాలని, ఆరునెలలు నిండిన తర్వాత తల్లిపాలు కొనసాగిస్తూ అదనపు ఆహారం కొనసాగించాలన్నారు.ఏడు నుంచి తొమ్మిదినెలల గర్భిణులకు ప్రసవించిన వెంటనే ముర్రుపాలు పట్టించాలని ముర్రుపాల వలన పిల్లలకు రోగనిరోధకశక్తి పెరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏరియాస్పత్రి ఆర్‌ఎంఓ విజయకుమారి, సీడీపీఓ శైలజ, జ్యోత్స్న, సిబ్బంది రజాక్, రమేశ్, నర్మద, నాగమణి,పద్మ పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-రాజపేట

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఏబీసీడీ వర్గీకరణ సాధనకు కృషి చేసి విజయం సాధించినందుకు ప్రతిగా ఆయన చిత్రపటానికి శుక్రవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. మాదిగ ఎంప్లాయీస్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ ఇంజ మహేష్ మాదిగ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ, కోళ్ల జహంగీర్ మాదిగ, టిఎంఆర్పిఎస్ మండల కన్వీనర్, దుబ్బాసి శ్రీను మాదిగ, మాజీ సర్పంచులు, పెరుమళ్ల కిషన్ మాదిగ, బడే ఎల్లయ్యమాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు, మోత్కుపల్లి నవీన్ కుమార్ మాదిగ, గంధ మల్ల సురేష్ మాదిగ,భూపతి బాలకిషన్ మాదిగ,భూపతి బాలరాజ్ మాదిగ,సంపత్ మాదిగ,కొమురయ్య మాదిగ, కొలిపాక యాదగిరి మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరించారు

నవతెలంగాణ-రాజపేట

అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సబితా ఇంద్రారెడ్డి పట్ల వ్యాఖ్యలను కేటీఆర్ వక్రీకరించి సీఎంపై లేనిపోని అపోహలు కల్పించే విధంగా అసెంబ్లీ బయట బీఆర్ఎస్ నాయకులు నానాయాతన పడుతున్నారని మహిళా కాంగ్రెస్ మండలఅధ్యక్షురాలు నాగారం రేణుక విమర్శించారు. శుక్రవారం రాజపేటలో విలేకర్లతో మాట్లాడారు.బీఆర్ఎస్ పదేండ్లు అధికారంలో ఉండి మహిళలను మంత్రివర్గంలో స్థానం కల్పించకుండా అవమానపరిచారన్నారు. ఇప్పటికైనా బురదజల్లే మాటలు మాని గౌరవమర్యాదలతో మెలగాలని కోరారు.ఈ సమావేశంలో మండల ఉపాధ్యక్షురాలు పోలోజు విజయలక్ష్మి జనరల్ సెక్రెటరీ పద్మ, సహ కార్యదర్శి ఉపేంద్ర, గువ్వలలక్ష్మి చల్లూరుసుజాత, మాదోత్ మంజుల, కొన్నె లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ముర్రుపాలతో పుట్టిన బిడ్డలకు రోగనిరోధక శక్తి, ఆరోగ్యం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

తల్లి ముర్రుపాలతో పుట్టిన బిడ్డలకు రోగనిరోధక శక్తి పెరుగుతుందని, ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ యాదగిరిగుట్ట సూపర్వైజర్ జంగమ్మ అన్నారు. శుక్రవారం, యాదగిరిగుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలలో అన్ని పోషక విలువలు ఉంటాయని, జీరో నుంచి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలన్నారు.రు నెలల నుంచి రెండు సంవత్సరాల వరకు అనుబంధ పోషకాలతో పాటు తల్లిపాలు బిడ్డకు చాలా అవసరం అని తెలిపారు. పాలు ఇవ్వడం వల్ల తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని, పిల్లలలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, తల్లులకు బెస్ట్ క్యాన్సర్ వంటి వ్యాధులు రావని తెలిపారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లి బిడ్డ అనుబంధం పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ డాక్టర్లు డాక్టర్ విలియం, డాక్టర్ పావని, డాక్టర్ హరీష్, డాక్టర్ స్వర్ణలత, సిస్టర్స్, అంగన్వాడీ టీచర్స్, ఆశాలు, ప్రెగ్నెన్సీ మహిళలు, బాలింతలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.



'ప్రజాపాలనలో గ్రామాభివృద్ధికి కృషి'

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రజా పాలనలో ఆలేరు మండలం కొలనుపాక గ్రామాభివృద్ధి కృషి చేస్తున్నట్లు పంచాయతీ సెక్రెటరీ శుక్రవారం తెలిపారు. గ్రామ అభివృద్ధిపై పలు అంశాలపై నవ తెలంగాణతో ఆయన మాట్లాడుతూ గ్రామంలో మంచినీటిఎద్దడి తలెత్తకుండా, విద్యుత్ దీపాల ఏర్పాటు కు సమస్యలు తలెత్తకుండా చూస్తున్నామన్నారు. గ్రామంలో రెండో వార్డులో మురికి కాలువల, సీసీరోడ్ల నిర్మాణ అంశం గురించి ఇటీవల 'నవ తెలంగాణ' దినపత్రికలో వచ్చిన అంశాలపై స్పందించారు. మురికి కాలువల నిర్మాణం, సీసీరోడ్ల ఏర్పాటు గురించి, ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్, ఇతర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాయమన్నారు.సకాలంలో ఇంటి పన్ను, నీటిపన్ను ఇతరపన్నులు చెల్లించాలని, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.

ఎస్ఎల్బీసీ,డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తి చేయాలి: సీపీఐ

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ,మునుగోడు నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నం ఎస్ఎల్బీసీ,డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు ప్రభుత్వం పూర్తి చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి ,జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. శుక్రవారం ఆ పార్టీ దేవరకొండ నిర్మాణ కౌన్సిల్ సమావేశం, పల్లా పర్వత్ రెడ్డి భవన్‌లో దేపా సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్. రాజశేఖర్ రెడ్డి హయాంలో సొరంగమార్గం టన్నెల్ పనులు పూర్తి దశలో ఉండగా బీఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో 10 కిలోమీటర్లు పూర్తి చేయడానికి శ్రద్ధ చూపలేదన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం డిండి లిఫ్ట్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వీలైనంత త్వరగా పూర్తిచేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శిరామావత్ అంజయనాయక్, ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు పార్లపల్లి కేశవ రెడ్డి, నూనె రామస్వామి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, జూలూరి వెంకట్రాములు,పల్లా రంగారెడ్డి,కిన్నెర యాదయ్య, గంగిడి రాంరెడ్డి,ఎండి మైనొద్దీన్ పాల్గొన్నారు.



తల్లిపాలు బిడ్డకు అమృతంలా పనిచేస్తాయి

నవతెలంగాణ-పెద్దవూర

తల్లి పాలు బిడ్డకు అమృతంలా పనిచేస్తాయని , పుట్టిన అరగంట వ్యవధిలోనే బిడ్డకు తల్లిపాలు పట్టించాలని అనుముల ప్రాజెక్టు అంగన్వాడీ సూపర్ వైజర్ గౌసియా బేగం అన్నారు. శుక్రవారం మండలంలోని నాయిన వాణికుంట తండా, నాయిన వాని కుంట అంగన్వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాల గురించి అంగన్వాడీ టీచర్లకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ నారాయణమ్మ, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం సునిత, ఆయా శౌరి, గర్భవతులు పాల్గొన్నారు.

నాంపల్లి : మండలంలోని సుంకిశాల, పకీర పురం, గానుగుపల్లి అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యకమాలలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మంజుల, విజయలక్ష్మి ,సుంకిశాల మాజీ ఉపసర్పంచ్ ఎరుకల కవిత, అంగన్వాడీ టీచర్ యడమ సుమతమ్మ కల్లాల స్వర్ణ అంగన్వాడీ ఆయమ్మ, పులమ్మ రమ్య, శివలీల, మంజుల, అనిత, శ్రీదేవి, తల్లులు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : తల్లి పాలలో అన్ని పోషకాలు ఉన్నాయని, దాంతో తల్లిబిడ్డ ఆరోగ్యంగా ఉంటారని మిర్యాలగూడ అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ ఆర్. మమత అన్నారు.ఇస్లాంపురం సెక్టార్ లోని ఈదుల గూడెం 4, 5 అంగన్వాడీ కేంద్రాల్లో సీడీపీఓ మమత ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 5, 4వ వార్డు కౌన్సిలర్లు ముదిరెడ్డి నర్సిరెడ్డి, చల్లా నాగమ్మ వెంకన్నబంగారిగడ్డ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సంజయ్, సూపర్ వైజర్ నజ్మాబేగం ఎఎన్ఎం విజయ అంగన్వాడీ టీచర్లు బొందు పార్వతి, సిహెచ్. రామానుజమ్మ, ఎం.లలి తమ్మ, రజిత, హెల్పర్ వసియా బేగం, ఆశా వర్కర్స్ నవ్య, స్రవంతి పాల్గొన్నారు.

'ఎస్సీ వర్గీకరణ త్యాగధనులకు అంకితం'

నవతెలంగాణ-తిరుమలగిరి

ఎస్సీ వర్గీకరణ విజయం త్యాగధనులైన ఉద్యమకారులకు అంకితం అని ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మార్పీఎస్ కోఆర్డినేటర్ కందుకూరి సోమన్న అన్నారు. శుక్రవారం తిరుమలగిరి మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రిజర్వేషన్లు రాజ్యాంగ ఫలాలు ఎస్సీలోని 59 ఉప కులాలకు వారి వారి జనాభా నిష్పత్తి ప్రకారంగా వర్గీకరణ జరగాలని మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఉద్యమం 1994లో మొదలైందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కందుకూరి శ్రీను, లంబాడి హక్కుల పోరాట సమితి తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు గుగులోతు శ్రీను నాయక్, విహెచ్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వేముల వెంకన్న, జిల్లా నాయకులు పోతరాజు సురేష్, పడిశాల ప్రశాంత్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కందుకూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పానుగంటి గణేష్, కందుకూరి బాబు. ఈదురు బబ్లు, ఈదురు బంతి, దంతాలపల్లి బన్నీ, కందుకూరి సింగర్ శ్రీను, బోడ సాయి, కోక వినయ్, పత్తేపురపు అరుణ్. మల్లెపాక అనిల్ పాల్గొన్నారు.

'ఒంటెద్దు పోకడతో ఎమ్మెల్యేకు అవమానం'

నవతెలంగాణ-నూతనకల్

గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ప్రచారం చేసిన బీఆర్ఎస్ నాయకులను ఎమ్మెల్యే అనుమతి లేకుండా మాజీ మంత్రి ఒంటెద్దు పోకడతో పార్టీలో చేర్చుకొని ఒక దళిత ఎమ్మెల్యేను అవమానపరిచారని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్వాయి నాగరాజు విమర్శించారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. దళిత ఎమ్మెల్యే అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే జీర్ణించుకొని అగ్రవర్ణ నాయకులు పార్టీకి వ్యతిరేకంగా పనిచేసి, పార్టీ కార్యకర్తల పై దాడులు చేసిన వ్యక్తులను మళ్లీ పార్టీలో చేర్చుకోవడంను విమర్శించారు. ఈ కార్యక్రమంలో పాల్వాయి నాగరాజు చిత్తలూరు నారాయణ వాసుదేవ రెడ్డి పాల్వాయి కార్తీక్ బెల్లెద్దు నాగయ్య పాల్వాయి మధు బొల్లెపల్లి సాయి ములకలపల్లి గణేష్, మధు, కుక్కల గణేష్, వేముల రాము జట్టు సాయికుమార్ బలగాని గణేష్ పాల్గొన్నారు

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులు

నవతెలంగాణ-తుంగతుర్తి

అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులను శుక్రవారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. దళిత బంధు లబ్ధిదారులకు నిధులు మంజూరు చేయాలనే డిమాండ్‌తో అసెంబ్లీ ముట్టడికి కేటీఆర్ పిలుపునివ్వడంతో పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో టీఆర్ఎస్ నాయకులు తడకమల రవికుమార్, కొండగడుపుల వెంకటేష్, మల్లికార్జున్, చింతకుంట్ల సురేష్‌లు ఉన్నారు. గ్రామపంచాయతీ పెండింగ్ బిల్లుల కొరకు రాష్ట్ర సచివాలయం ముందు సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు నిరసన దీక్షలో పాల్గొనడానికి వెళ్తున్న సూర్యతండ మాజీ సర్పంచ్ లకావత్ యాకు నాయక్ ను కూడా ముందస్తుగా అరెస్టు చేసి పూచికత్తుపై విడుదల చేశారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-తిరుమలగిరి

తాటిపాముల గ్రామానికి చెందిన యువకుడు చెవిటి శాంతికుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై గాయపడ్డాడు. ఈ మేరకు తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం బీఆర్ఎస్ తిరుమలగిరి మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి హైదరాబాదులోని పవన్ సాయి హాస్పిటల్‌లో చికిత్స చేయించుకుంటున్న యువకుడు శాంతి కుమార్‌ను కలిసి పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.

పింగళి వెంకయ్యకు ఘన నివాళులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య 148వ జయంతి సందర్భంగా జెడ్పీహెచ్ఎస్ జప్తి వీరప్ప గూడెం పాఠశాలలో వెంకయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శేషిష మాట్లాడుతూ భారత దేశ కీర్తి ప్రతిష్టలకు ప్రతీక అయిన జాతీయ జెండాను రూపొందించిన వ్యక్తి తెలుగు వారు కావడం మనం ఎంతో గర్వించదగిన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్య, వై దామోదర్ రెడ్డి, పి జగదీశ్వర్ రెడ్డి, వి మాధవి, టి శ్రీనివాసరెడ్డి, డి జల్ రాం, బి రవి విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సైగా మహేంద్రనాథ్ బాధ్యత స్వీకరణ

నవతెలంగాణ-నూతనకల్

మండల ఎస్సైగా ఎస్ హెచ్ ఓగా మహేంద్ర నాద్ శుక్రవారం ఎస్ఐగా పదవీ బాధ్యతను స్వీకరించారు. ఇతను జిల్లా కేంద్రంలోని రెండవ పట్టణ ఎస్సైగా ఇంకా పనిచేసే బదిలీపై వచ్చినట్లు తెలిపారు. మండల ప్రజలు ఎలాంటి అవాంఛన చర్యలకు సంఘర్షణలకు పాల్పడకుండా స్నేహపూర్వకంగా జీవనం కొనసాగించాలని కోరారు.

దేవాలయ నిర్మాణానికి రూ.10 లక్షల విరాళం

నవతెలంగాణ-చింతపల్లి

మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయంలో శివాలయం గుడి నిర్మించడానికి 10,000,00... పది లక్షల రూపాయలను నల్ల రఘుమారెడ్డి కుటుంబం సభ్యులు విరాళంగా అందజేశారు వారికి మరియు వారి కుటుంబ సభ్యులకు మల్లారెడ్డిపల్లి ఆంజనేయ స్వామి దేవాలయం కమిటీ తరుపున గ్రామ ప్రజలు తరుపున నల్ల రఘుమా రెడ్డి కుటుంబం సభ్యులకు ధన్యవాదములు తెలియజేస్తున్నాము..ఆలయ నిర్మాణానికి మరియు గ్రామ అభివృద్ధికి సహకరింస్తున్న నల్ల రఘుమారెడ్డి కుటుంబానికి గ్రామస్తుల,భక్తుల,నిర్మాణ కమిటీ తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసినారు.. మంచి మనసు ఉన్న నల్ల రఘుమా రెడ్డి కుటుంబం సభ్యుల కు మల్లారెడ్డి పల్లి గ్రామ ప్రజలు రుణపడి ఉంటారు.

అరెస్టులు సరికావు

నవతెలంగాణ-కేతేపల్లి

గ్రామపంచాయతీలకు పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని కోరుతూ ధర్నాకు వెళుతున్న కేతేపల్లి మండలంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం సరికాదని భీమారం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ బడుల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. కేతేపల్లి పోలీస్ స్టేషన్లో అరెస్ట్ సందర్భంగా శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ గ్రామపంచాయితీ పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టైన వారిలో ఇనుపాముల గ్రామం మాజీ సర్పంచ్ జాల వెంకటరెడ్డి గుడివాడ మాజీ సర్పంచ్ కట్టా శ్రవణ్ కుమార్ ఉన్నారు.

స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఈనెల 5 నుండి ప్రారంభం కానున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం మందిరంలో మున్సిపల్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పట్టణంలో పరిశుభ్రత, పచ్చదనం పెంపొందించడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం ద్వారా అన్ని ఇంటి స్థాయిలో, కమ్యూనిటీ స్థాయిలో మొక్కలు నాటడం, వ్యర్థాలను వేరు చేసి సేకరించడం, రహదారులను ప్రజా స్థలాలను శుభ్రం చేయడం, పాఠశాలల్లో పరిశుభ్రతపై పోటీలు నిర్వహించడం, కుక్కల నియంత్రణపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు పట్టణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి ఆరోగ్యకరమైన వాతావరణం సృష్టించడానికి ఎంతగానో సహాయపడతాయని అన్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. రోజూ చేపట్టవలసిన చర్యలను క్రమం తప్పకుండా అమలు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పలువురు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

తెలంగాణ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షునిగా అనిల్

నవతెలంగాణ-శాలిగౌరారం

తెలంగాణ యువజన సంఘం తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షునిగా మండలంలోని ఊట్కూరు గ్రామానికి చెందిన కట్లకుంట్ల అనిల్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు పోరెళ్ల విప్లవ్ కుమార్ శుక్రవారం అనిల్‌కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ నిసంఘం నిర్వహించే కార్యక్రమాలకు తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తూ బాధ్యతలు నిర్వర్తిస్తానని తెలిపారు. తన నియమకానికి సహకరించిన జిల్లా రాష్ట్ర అధ్యక్షులు పోర్ల విప్లవ్ కుమార్ , ఆనంతుల మధు లకు కృతజ్ఞతలు తెలిపారు.

భూక్యా సైదులు నాయక్ మృతి తీరని లోటు

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని చెన్నాయిపాలెంకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూక్య సైదులు నాయక్ శుక్రవారం మృతి చెందాడు. పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా మంజు నాయక్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సైదులు మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అన్నారు.

యువజన సంఘం మండల అధ్యక్షునిగా నగేష్

నవతెలంగాణ-చివ్వెంల

తెలంగాణ రాష్ట్ర యువజన సంఘం మండల అధ్యక్షులుగా మండలంలోని బండమీది చందుపట్ల గ్రామానికి చెందిన చెరుకు నగేష్ ఎన్నికయ్యారు. మండల కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో నగేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలంగాణ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు పోరెళ్ల విప్లవ్ కుమార్ తెలిపారు. ఈ సదర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మారేపల్లికుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధులకు కృతజ్ఞతలు తెలిపారు.

రాఘవేంద్ర ఫిర్రోఅల్లాయిస్ కంపెనీలో వలస కార్మికుడు మృతి



నవతెలంగాణ-కట్టంగూర్

బతుకుదెరువు కోసం వచ్చిన వలస కార్మికుడు మృతిచెందాడు. ఈ ఘటన మండలంలోని అయిటిపాముల గ్రామంలో శ్రీ రాఘవేంద్ర ఫెర్రో అల్లాయిస్ కంపెనీలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం... పశ్చిమ బెంగాల్ రాష్ట్రం సోనామఖి జిల్లా భంకూర మండలం బొందలతి గ్రామానికి చెందిన దిబాస్ బౌరి (19) రాఘవేంద్ర కంపెనీలో కాంట్రాక్టర్ వర్కర్ గత కొంతకాలంగా పనిచేస్తున్నాడు. మృతుడు కొంత కాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఈనెల 1న తీవ్ర కడుపునొప్పికి గురయ్యాడు. వెంటనే తోటి కార్మికులు నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు చెప్పటంతో మెరుగైన వైద్యం కోసం ఆదేరోజు నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. మృతుడి గ్రామానికి చెందిన సహచర కూలీ ఆకాశ్ బౌరీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ ఎస్ .శ్రీను తెలిపారు.

పాము కాటుతోనే వలస కార్మికుడు మృతి?

ఐటిపాముల పరిధిలోని రాఘవేంద్ర ఫెర్రోలైజ్ కంపెనీలో మృతి చెందిన వలస కార్మికుడు పాము కాటుతోనే మృతి చెందినట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో కంపెనీలో పనిచేస్తుండగా పాము కాటు గురయ్యాడని అది గమనించిన సహచరులు నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో అదే రోజు సాయంత్రం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించి శనివారం ఉదయం 11 గంటలకు చనిపోయాడు. ఇదే విషయంపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని, మృతుడి కుటుంబానికి నష్టపరిహారం అందించాలని సిఐటియు నాయకులు పెంజెర్ల సైదులు డిమాండ్ చేశారు

నల్లగొండలో సోషల్ వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థుల ఆందోళన

- హాస్టల్ ని తనిఖీ చేసిన ఇన్‌చార్జి డిడి కోటేశ్వరరావు
- హాస్టల్లో నెలకొన్న సమస్యలపై అసంతృప్తి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థులు హాస్టల్లో సరైన సౌకర్యాలు లేవంటూ ఎస్ ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ఆందోళన చేపట్టారు. హాస్టల్ విద్యార్థుల సమస్యలను వచ్చి చూడాలంటూ విద్యార్థి సంఘం నాయకులు ఏ ఎస్ డబ్ల్యు ఓ ఫోన్లో ఫిర్యాదు చేసినా హాస్టల్ కు వచ్చేందుకు ఆయన నిరాకరించారు. దీంతో విద్యార్థి సంఘం నేతలు ఇన్చార్జి డిడి కోటేశ్వరరావుకు ఫిర్యాదు చేయడంతో స్పందించిన ఆయన వెంటనే హాస్టల్ కు వచ్చి హాస్టల్ పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులను వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్లో సుమారు 70 మంది విద్యార్థులు ఉండగా వార్డెన్ బదిలీపై వెళ్లి చాలా రోజులైనా ఇప్పటివరకు కొత్త వార్డెన్ ను నియమించలేదని విద్యార్థులు డిడి కోటేశ్వరరావు దృష్టికి తీసుకొచ్చారు. విద్యార్థుల సంఖ్య కు సరిపడా బాత్రూం లు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని, మెనూ ప్రకారం భోజనాలను పెట్టడం లేదని విద్యార్థులు కోటేశ్వరరావు ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయనకు వినతి పత్రం అందజేశారు. దీనిపై ఆయన విలేకరులతో మాట్లాడుతూ హాస్టల్లో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవమేనని విద్యార్థుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.

ఎస్ఎఫ్ఐ దృష్టికి సమస్య...

సాంఘిక సంక్షేమ శాఖలో జిల్లా కేంద్రంలోని ఎస్సీ బి బాలుర కళాశాల హాస్టల్ లో సమస్యలు ఉన్నాయని విద్యార్థులు చెప్పడంతో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ లు వెంటనే హాస్టల్ వద్దకు చేరుకొని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అణగారిన వర్గాల విద్యనభ్యసించే హాస్టల్ ల్లో అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల హాస్టళ్లన్నీ సమస్య నిలయాలుగా మారాయని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ చెప్పిన అధికారులు తమ తీరును మార్చుకోలేదని పేర్కొన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ ఎస్సీబీ బాలుర కళాశాల హాస్టల్లో సమస్యలు ఉన్నాయని ఏఎస్డబ్ల్యూఓ కనీసం స్పందించలేదని ఆవేదన చెందారు. అనంతరం ఇన్చార్జి డిడి కోటేశ్వరరావు కు ఫోన్ చేయగా వెంటనే స్పందించి వచ్చారని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. హాస్టల్లో నిర్వహణపై శనివారం వార్డెన్ లతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేస్తానని చెప్పినట్లు తెలిపారు. ఇప్పటికైనా సంక్షేమ శాఖల జిల్లా అధికారులు హాస్టలను పర్యవేక్షణ చేస్తూ విద్యార్థులకు కావలసిన వసతిని కల్పించాలని కోరారు. లేనిపక్షంలో త్వరలోనే కార్యాచరణ ప్రకటించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

విస్మయానికి గురైన డిడి...

హాస్టల్ తనిఖీకి వచ్చిన డిడి కోటేశ్వరరావు హాస్టల్ పరిసర ప్రాంతాలను చూసి ఆశ్చర్యానికి లోనయ్యారు. ఇది ఒకటి రెండు రోజులు లేదా వారం రోజుల నుండి ఉన్న సమస్యలు కావని గత సంవత్సరం రెండు సంవత్సరాలుగా ఉన్న సమస్యలుగా ఉన్నాయని తానే స్వయంగా చెప్పడం గమనార్హం. హాస్టల్ పరిసర ప్రాంతాలు, బెడ్స్, మరుగుదొడ్లను పరిశీలించి స్తబ్దతగా ఉండిపోయారు. విద్యార్థుల కోసం చేసిన వంటను కూడా రుచి చూశారు. విద్యార్థుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

కండ్లముందే ప్రాణాలు విడిచిన కన్న కొడుకు



నవతెలంగాణ-చండూరు

ఒక్క కొడుకని అతి గారాబంగా పెంచుకొని, అల్లారు ముద్దుగా రోజు కళ్ళ ముందు కనబడే కొడుకు ఆటో బోల్తా పడి కళ్ళముందే ప్రాణాలు వదిలాడు. తల్లిదండ్రుల కళ్ళముందే కొడుకు ప్రాణాలు వదలటం ఏ తల్లిదండ్రులు జీర్ణించుకోలేని సంఘటన శుక్రవారం చండూరు పట్టణ కేంద్రంలోని హైదరాబాదులో జరిగింది. బంధువులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నాంపల్లి మండలం నేరెళ్లపల్లి గ్రామానికి చెందిన కడారి శీను, వసంతల ఏకైక కొడుకుతో పాటు అదే గ్రామానికి చెందిన మరో ఐదుగురు మహిళలు బత్తాయి తోటలో పండ్లు వేరటానికి వెళ్లి, టీఎస్ 5 ఓసి 4214 గల ఆటోలో వస్తున్న క్రమంలో రాత్రి అదుపుతప్పి బోల్తా పడటంతో అక్కడికక్కడే కడారి అనిల్ (17) ప్రాణాలు వదిలాడు. నలుగురి మహిళలకు తీవ్ర గాయాల అవటంతో 108 వాహనంలో నలగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని బంధువులు తెలిపారు. మృతుడు అనిలు నాంపల్లి మండల కేంద్రంలోని స్థానిక మోడల్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్నాడు. తల్లిదండ్రులతో పాటు పండ్లతోటల పనికి వెళ్ళాడు. కళ్ళముందే కన్న కొడుకు మృతి చెందిన సంఘటనను చూసి తల్లిదండ్రుల రోదనలు హృదయాలను కదిలించాయి. తన బాగోగులు చూసుకోవాల్సిన కొడుకే కళ్ళముందే జరిగిన సంఘటనను తలుచుకుని కన్నీరు మున్నీరవుతున్నారు. ఆటో డ్రైవర్ సాగర్ల శివ(21) పక్కలో ముందు భాగంలో అనిల్ కూర్చుండడంతో ఒకసారి గా ఆటో అదుపుతప్పి బోల్తాపడటంతో అనిల్ ముందు భాగంలో ఉండటంతో అనిల్ పై ఆటో పడడంతో అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు. చండూరు ఎస్సై పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. ఆటోలో ఉన్న నలుగురైదుగురుకి కాళ్లు చేతులు గాయాలు అయ్యాయి. అత్యంత నిరుపేదలైన మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి నేరెళ్లపల్లి మాజీ సర్పంచ్ గఫార్ కోరారు.

ఎస్సైగా బాలకృష్ణ



నవతెలంగాణ-అర్వపల్లి

అర్వపల్లి నూతన ఎస్సైగా సిహెచ్ బాలకృష్ణ శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు.ఆయన సూర్యాపేట టౌన్ నుండి బదిలీపై ఇక్కడికి రాక ఇక్కడ విధులు ను నిర్వహిస్తున్న ఎస్సై బదిలీలో భాగంగా ఎస్ కే యాకూబ్ విఆర్‌కు అటాచ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై బాలకృష్ణ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలందరూ నాయకులు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.